VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

ఇలా 4803

పంపుటి 26 సంచిక 140 | విజయవాడ 14—9—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 8-60	రు. 8-10
3 నెలలకు	22-60	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

ఆరు అంతస్తుల భవనం కూలి 40 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

కరాచీలో నూతనంగా నిర్మించిన ఆరు అంతస్తుల భవనం కూలిపోవడంతో 40 మంది మృతిచెందారని, మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారని పాక్ రేడియో తెలిపింది.



ఈ నెల 11 న హైదరాబాద్‌లో అభివృద్ధి మహోన్నతుల కమిషన్లను ప్రారంభించినపుడు ప్రసంగిస్తున్న ప్రధాన అతిథి కేంద్ర ప్రణాళికా స్టేట్ మంత్రి శ్రీ శంకర్ ఘోష్ : పరిశ్రమల రంగంపై పత్రం సమర్పిస్తున్న శ్రీ కె. యల్. మహేంద్ర: స్వాగతం పలుకుతున్న శ్రీ సర్దారెడ్డి : వ్యవసాయంపై పత్రాన్ని సమర్పిస్తున్న శ్రీ వై. వి. కృష్ణారావు: ప్రారంభకులు శ్రీ కె. వి. రఘునాథరెడ్డి: హాజరైన సభికులలో ఒక భాగం

3 వేల ఎకరాల్లో 4 అంతస్తుల కలియుగ వర్ణాశ్రమం

రాజధాని నడిబొడ్డున కృష్ణచైతన్య లీల

హైదరాబాద్, సెప్టెంబర్ 13

మాయాపూర్‌లో తెప్పలంగా పారిన కృష్ణ చైతన్యం మన రాష్ట్రానికి తరలి వచ్చింది.

రాజధానిలో కలియుగ "వర్ణాశ్రమం" ఏర్పాటుకూ మేడ్చల్ ప్రాంతంలో 600 ఎకరాలక్షేత్రంఏర్పాటుకు అమెరికావాళ్ళ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సమాజం (ఇస్కాన్) స్థానిక బాస్ దైతామగ్రహధారి ఎ. సి. భక్తి వేదాంతస్వామిప్రభుపాదులవారు" కృషి చేస్తున్నారు.

ఈ విషయాన్ని ఢిల్లీ వారపత్రిక "న్యూయేజ్" తాజా సంచిక రాసింది. వచ్చిన బెంగాల్ వాడియాజిల్లా మాయాపూర్ తర్వాత "ఇస్కాన్"కు హైదరాబాదులో మరో ముఖ్య కేంద్రమయిందని రాసింది. ఆగస్టు 12న ఈ సమాజం వ్యవహారం పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చింది. ఇస్కాన్ వెనుక అమెరికా విదులతోపాటు విదేశీ డబ్బు ఉందని ప్రభుత్వం ఒప్పుకుందని "న్యూయేజ్" ఉటంకించింది. ఆ పత్రిక ఇంకా ఇలా తెలిపింది.

3 వేల ఎకరాల్లో రు. 5 కోట్ల ఆలయం

స్వామి ప్రభుపాదులవారు తలపెట్టిన వర్ణాశ్రమంలో వేదాధ్యయన పాఠశాల, పెద్ద ముద్రణాలయం, సమావారం, మరో పెద్ద దేవాలయం వెలిశాయి. వందలు వండించడానికి మొదట ఉద్దేశించబడిన ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉద్దేశం నిర్మించే ఉంది.

ఆగస్టు 18న ఆలయనిర్మాణం ముగిసింది. ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

4 అంతస్తుల్లో ఈ ఆలయం నిర్మాణం కావడానికి మూడేళ్ళు పట్టింది. దీనికోసం విస్తారమయిన బేసిమెంట్ ఉంది. నగరంలో కిల్లా అతి శోభనీయమైన ప్రాంతం ఎర్రమంజిల్ రోడ్‌లో మూడు వేల ఎకరాల ప్రాంతంలో ఈ ఆలయం విస్తరించి ఉంటుంది. దీని విలువ మూడు కోట్ల రూపాయలుంటుందని అంచనా.

మిథాయాల మహారాజా పుల్లారెడ్డి "విరాళం"

రాజధానిలో అన్ని అధికార ఉత్సవాలకూ కాంట్రాక్టులు పొందిన ప్రముఖ నేతి మిఠాయిల మహారాజా పుల్లారెడ్డి ఆలయానికి ఈ భూమి సంతా విరాళం"గా ఇచ్చాడు.

20 మంది అమెరికాభక్తులు, ముగ్గురు భారతీయ భక్తులు

కొట్లాది రూపాయల విలువగల అచ్చుయంత్రాలను అమెరికాలో కొన్నారని తెలియవచ్చింది. యంత్రాలు మార్గదర్శకంలో ఉన్నాయట. ఆలయంలో అమెరికాకు చెందిన 20 మంది భక్తులున్నారు. మరికొందరు వస్తున్నారు. ఇక్కడ నివసించే భారతీయభక్తుల సంఖ్య మాత్రం బహుతక్కువ. ముగురే వున్నారు. అందరూ విదేశీయులు కాదు. ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కాదు. భారతీయ భక్తులు గీతలు అలవిస్తున్నారు వచ్చిన వారికి ప్రసాదంలాంటివి ఎంచుతున్నారు.

ఈ ఆలయం డెవిలప్‌మెంట్‌లో 22 గదులున్నాయి. వీటిలో మూడు ఎయిర్ కండిషను గదులున్నాయి. వీటిలో వరాలు వారికి ప్రవేశంలేదు. ఆ ప్రాంతంలోకి వెళ్ళడానికి ఈ విలేకరి మూడుసార్లు ప్రయత్నించాడు, కాని వెనక్కి తిరిగి రావాల్సివచ్చింది.

హౌటు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్‌ఫ్లూయెన్స్ పీపుల్

"మిత్రుల్ని శత్రుల్ని" కూడగట్టడానికి "ఇస్కాన్" జనం పరికొత్త పద్ధతి కనిపెట్టారు.

దాగా డబ్బు, వరవడిలోవున్న పెద్దపెద్ద వాళ్ళదగ్గరకు వీళ్ళు వెళ్తారు. వక్షం దగ్గర గట్టిపెట్టిన పెట్టె బయట బహూకరిస్తారు. ఇందులో ఒక వీసీ పౌండ్ ప్రొజెక్టర్ ఇంకా ఏవేవో ఉంటాయి. దీనితో రెండు ప్రదర్శనలు వేసిన తర్వాత సభ్యత్వ స్వీకారంజరుగుతుంది. సాధారణంగా 'యావజ్జీవ సభ్యత్వం' రేటు రు. 2 222 ఉండాలి. ఈ సభ్యత్వం పుచ్చుకున్న భక్తులు అలాయిలుండి "ప్రసాదం" ఇంకా అనేకం గిట్టుబాటవుతాయి.

హైదరాబాద్‌లో ఇంతవరకూ ఈ సమాజంలో 300 మంది యావజ్జీవ సభ్యులు చేరారని అందనా. విదేశీయులు వీళ్ళంతా ప్రత్యేకించి ఎంపిక చేసిన మంద అంతా అతి వంసున్నులు, పారిశ్రామిక వేత్తలుగా, వాణిజ్యవేత్తలుగా కాంట్రాక్టర్లుగా అందరూ బహుతుత్సుకూ బహిరంగ అనుకునట్టి సంపదలు పోగేసుకున్నవారే.

ఈ భక్తబృందంలో చివరకొక రాష్ట్ర మంత్రి కూడా చేరారట.



సుప్రసిద్ధ నవలా రచయిత శరత్‌చంద్ర ఛటర్జీ శత జయంత్యుత్సవాలను పురస్కరించుకొని శరతంతి-తపాలాశాఖ ఈ నెల 15 న విడుదల చేస్తున్న ప్రత్యేక స్టాంపు నమూనా

పూర్తిగా సమసిపోని ద్రవ్యోల్బణ ధోరణులు

తిరువనంతపురం - క్విలన్ బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని ప్రారంభిస్తూ ప్రధాని హెచ్చరిక

తిరువనంతపురం సెప్టెంబరు 13

గత సంవత్సరంగా ఆర్థిక రంగంలో సత్ఫలితాలు సాధించిన మాట వాస్తవమే అయినా దేశంలో ద్రవ్యోల్బణ ధోరణులు పూర్తిగా సమసిపోలేదని, తిరిగి తలెత్తడానికి ద్రవ్యోల్బణం అవకాశం కోసం ఎదురుచూస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

తిరువనంతపురం-క్విలన్ బ్రాడ్ గేజ్ మార్గాన్ని ప్రారంభిస్తూ అమె పై విధంగా హెచ్చరించారు.

ఈ రైల్వే మార్గాన్ని కేరళ ప్రజలకు ఓనం బహుమతిగా అమె అర్పించారు.

ఆర్థిక పరమయిన కఠిన శృంఖలమ ఇంకా కొనసాగుతున్నదని పున్నదని ప్రధాన మంత్రితోపాటు అందరూ ఆర్థిక మంత్రిత్వశాఖ క్రమశిక్షణకు లొంగి వున్నారని అమె అన్నారు.

తనకు రైళ్ళంటే ఎంతో ఇష్టమని రైళ్ళల్లో వెళ్ళి కొత్తప్రదేశాలను ప్రజలను, ప్రకృతిలోభలను తెలుసుకోవాలని తన కెన్నడూ వుంటుందని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి రైల్వేమంత్రి త్రిపాఠి స్టేట్ మంత్రి తురేన్. హోం వ్యవహారాల స్టేట్ మంత్రి ఓంమెహతా రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నరు ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీమతిగాంధీ తిరువనంతపురంస్టేషన్‌కు జీపులో వెళ్ళారు.

మీటర్‌గేజ్ పట్టాలపై క్విలన్ బ్రాడ్ గేజ్ రైలు మార్గానికి ప్రారంభోత్సవం చేశారు.

అడిటోరియంకు శంకుస్థాపన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అనంతరం తిరువనంతపురం మెడికల్ కాలేజీ రజతోత్సవాల సందర్భంగా ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

దేశంలో ఎంత మంది డాక్టర్లు తయారవుతున్నా, అ శేష ప్రజానీకానికి వైద్య సౌకర్యాలు లేని దుస్థితి పునరావృతమవకుండా నివారణ చేయడమే ప్రధాన లక్ష్యమని అమె అన్నారు.

వైద్యవృత్తిలో పని చేసేవారు కొత్త పరిశోధనలను కనిపెట్టడమేకాక ప్రస్తుతం అభ్యసించుకున్నవైద్యవిజ్ఞానాన్ని సామాన్య ప్రజానీకానికి వినియోగించే విషయమై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

మనకాలంలో వైద్య విద్యారంగంలోనుండి ప్రధానంగా చేపట్టిన పురోగతి సాధించినమాట నిజం అని అమె అన్నారు.

(తొలి వార్తలు)

తిరువనంతపురం. సెప్టెంబరు 13

ప్రధాని శ్రీమతిగాంధి నెడిక్కడికివచ్చిన సందర్భంగా ఘనమైన స్వాగతం లభించింది. అమె నేడు మధ్యాహ్నం 12.40 గంటలకు ప్రత్యేక విమానంలో తిరువనంతపురం చేరుకున్నారు.

కేరళ గవర్నర్ శ్రీ ఎన్. ఎన్. బాలఘా శ్రీమతి వాంఘూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీఅచ్యుతమేనన్ అయనమంత్రివర్గ సభ్యులు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ టి. ఎన్. జాన్. కె. వి. వి. సి. అధ్యక్షులు శ్రీ అంథోనీ తదితరులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

అమె రాజభవనానికు బేరుకునే మార్గంలో ప్రజలు పెద్ద ఎత్తున బారులుతీరి స్వాగతం చెప్పారు.

కేంద్ర రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ మొహమ్మద్ ఫసీ ఖురేషి, హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓంమెహతాలు ప్రధానితోపాటు వచ్చారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 13

భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సమితి 5 రోజుల సమావేశం నేటి పాతుంత్రం ఇక్కడ మగ్దుమ్ భవన్‌లో ప్రారంభమైంది.

పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్ నిర్మాణం పూర్తి అయిన తరువాత తొలిసారిగా కార్యాలయంలో సమావేశ మౌతున్న రాష్ట్ర సమితి సభ్యులకు కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ స్వాగతం పలికారు.

కంట్రోలు కమిషన్, క్యాండిడేట్ సభ్యులతో సమితి సభ్యుల సంఖ్య 133. సమావేశానికి శ్రీ యం. వి. భద్రం, డి. వి. వి.ఎస్.వర్మ, శ్రీ మిడతల వెంకటసుబ్బయ్య అధ్యక్షవర్గంగా ఎన్నికయ్యారు.

ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమైన పార్టీ జాతీయసమితి నిర్ణయాలు, రాష్ట్రీయ రాజకీయ పరిస్థితి, విపక్ష ప్రజాసంఘాల కార్యక్రమం, నిర్మాణంపై 17 వ తేదీ వరకు రాష్ట్ర సమితి సమావేశం తర్కించి జరుపుతుంది.

జాతీయ సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిపై వివరిక యిస్తారు.

పార్టీ పెరుగుదలకు అనుగుణంగా నిర్మాణ పరిస్థితిని రూపొందించడానికి, పటిష్ట పరచడానికి ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుంది.

సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన ప్రముఖ కమ్యూనిస్టు, అత్యుదయ నాయక సభ్యుడికి సంతాప సూచకంగా ఒక నిముషంపాటు మౌనం పాటించి పరిశీలనలకు సంతాపాన్ని ప్రకటించారు.

సంతాప తీర్మానాన్ని ప్రదేశ్ సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ కె. యల్ మహేంద్ర ప్రవేశ పెట్టారు.

సంతాప తీర్మానంలో ఈ క్రింది పేర్లు వున్నాయి.

హర్యానా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టిక్కారామ్‌సింగ్, పార్టీ జాతీయసమితి సభ్యులు శ్రీ చంద్రశేఖర్‌సింగ్, గుంటూరు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఏ. వి. శివయ్య, ప్రజా డాక్టర్‌గా పేరు పొందిన డాక్టర్ సత్యపాల్‌తులి, శ్రీ పి. మల్లన్న (దేవరకొండ తాలూకా) భూ పోరాట యోధుడు గూండాలచే హత్యకావింపబడిన శ్రీ శాస్త్రి సర్వయ్య (నర్సాపూర్ తాలూకా) శ్రీమతి ఉషాబాయమ్మగారు ప్రముఖ ఉర్దూ అభ్యుదయ కవి శ్రీఅందర్ అక్బర్, విప్లవ కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, లిబిడ్ కమ్యూనిస్టు నాయకులు, ఆర్థిక శాస్త్రవేత్త మోరిసిడాబ్, మావోసేటుంగ్, తెలంగాణ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ దామోదరన్ అభ్యుదయ రచయిత శ్రీశ్రీ

పెషావర్ అసెంబ్లీలో గఫార్ ఖాన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

సరిహద్దు గాంధీ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను పెషావరి అసెంబ్లీ చేర్చినట్లు కరాచీ వార్తల అంగ్ తెలిపింది

గఫార్ ఖాన్‌ను కొట్టి తాలాల క్రితమే విర్బంధంనుండి విడుదల చేశారు.

భూగర్భశాస్త్రాలలో వర్ధమాన దేశాలమధ్య సహకారం : ఐదురోజుల అంతర్జాతీయ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ యాదవ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

వర్ధమాన దేశాలమధ్య భూగర్భ శాస్త్రాలు రంగంలో పరస్పరసహకారం అంతర్జాతీయ సహకారానికి నిర్మాణాత్మకమయిన కృషినా శక్తిగల కార్యక్రమాలను చేపట్టాలని నేడు యిక్కడ 5 రోజుల హిమాలయ పరిశోధనల భూగర్భశాస్త్ర సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర సహజవనరుల మంత్రి శ్రీ జగ్జీవన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

భారత భూగర్భ సర్వేశాఖ 125 వ వార్షికోత్సవం, మానవ సహజ జీవితపు 20 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ఇతర దేశాల నుండి 30 మంది ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్తలు, మనదేశంలోని పలు సంస్థలకు చెందిన శాస్త్రజ్ఞులు దాదాపు మంది హాజరయ్యారు. సదస్సును ఉక్కు గనుల మంత్రిత్వశాఖ, పెట్రోలియం మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నాయి.

భారత్ ఈ రంగంలో హృదయపూర్వక సహకారాన్ని అందించగలదని శ్రీ యాదవ్ వర్ధమాన దేశాలకు చెప్పారు.

ఈ రంగంలో అంతర్జాతీయ సహకారానికి రుజువుగా భారత్ తన సంస్థల్లో వర్ధమాన దేశాల భూగర్భ శాస్త్రవేత్తలకు అవకాశాలు కల్పించగలదని అన్నారు.

విజ్ఞాన శాస్త్ర సహాయం లేకుండా వస్తుత సమస్యల పరిష్కారం కాదు - శాస్త్రజ్ఞులు కూడా సామాజిక బాధ్యతలున్నాయి. విజ్ఞాన శాస్త్రవిలువలు ప్రధానమైనవే - కాని అంతకన్నా విలువైనవి అమూల్యమైనవి మానవ విలువలు - ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారం సందర్భంగా మానవి గమనంలో పుంచుకోవాలన్నారు.

సహజ వనరుల వినియోగం అతురతలో భూగర్భ శాస్త్రవేత్తలు మన అంచాలకే ప్రమాదం తెచ్చిపెట్టకూడదని శ్రీ యాదవ్ అన్నారు.

ఈ సందర్భంగా శ్రీయాదవ్ మునులకూ, శాస్త్రవేత్తలకూ, కవులకూ, కళా కారులకూ అంతరాలమైన హిమాలయాల విషయం ప్రస్తావించారు.

1851 లో భారత భూగర్భ సర్వేశాఖ ఏర్పాటు అయినప్పటినుండి ఒక క్రమమైన పద్ధతిలో హిమాలయాల భూగర్భాన్ని సర్వే చేయడం ప్రారంభించిందనీ, సందర్భాలలో భారత భూగర్భ శాస్త్రవేత్తలు హిమాలయాల్లో పని చేసే అనుభవాన్ని సంపాదించారని హిమాలయాలకు చెందిన ఎన్నో సమాచారాలు అందుబాటులో వున్నాయని శ్రీ యాదవ్ అన్నారు.

మావోకు శ్రద్ధాంజలి

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 13

మావో జీవితకాలంలోనే చివరి పెకింగ్‌లో 60 వేల మంది సందర్శించారని నవ చైనా వార్తా సంస్థ తెలిపింది

శవపేటికవద్ద చివ్వనలిచిన వారిలో ప్రధాని హువాకోఫెంగ్ పార్టీ ఉపాధ్యక్షుడు వాంగ్ హుంగ్‌వెన్, రక్షణమంత్రి ఎలీన్-ఇంగ్ వీరియర్ ఉప ప్రధాని వాంగ్ చున్-షియావో, మావో భార్య చియాంగ్‌చింగ్, పొలిట్ బ్యూరో సభ్యుడు యావో ఎన్-యుతాసి, ఉప ప్రధాని లీసీన్-నీన్, ఉప ప్రధాని చెన్ పీ-లీన్ ఉప ప్రధాని చీటింగ్-జుసీఉన్నారని ఆ వార్తా సంస్థ తెలిపింది.

వియత్నాం సంతాపం

రాజధాని హనోయిలో చైనా రాయబార కార్యాలయానికి అధ్యక్షుడు టాన్‌డక్ థాంగ్ తదితర వియత్నాంవాసులు చివ్వనలిచ్చారు

"చైనా ప్రజలకు గొప్ప నాయకుడు, వియత్నాం ప్రజలకు గౌరవనీయుడైన మిత్రుడుఘన చైర్మన్ మావో సేటుంగ్ స్మృత్యర్థం" అని రాసి ఉన్న ఫలకంముందు వాడు పుష్పగుచ్ఛాలుంచారు.

సంతాప గ్రంథంలో సంతకాలు చేసిన తర్వాత ఇలా అన్నారు." మా విప్లవ లక్ష్యానికి కీర్తిశేషు మావో సేటుంగ్ కమ్యూనిస్టు పార్టీ సోదరులైన ప్రజలు అందించిన అమూల్యమైన తోడ్పాటు సహాయాలకు వియత్నాం ప్రజలు ఎంతో కృతజ్ఞులు."

భషానీ ఢాకా పునరాగమనం

ఢాకా, సెప్టెంబరు 13

మౌలానా అబ్దుల్‌ఖాన్ హమీది భషానీ లండన్‌లో నెలపాటు చికిత్స పొందిన అనంతరం నిన్న ఢాకా తిరిగి వచ్చారు.

మూత్రకోశ సంబంధమైన జ్వాదికిగాను అయనకు లండన్‌లో ఆపరేషన్ చేశారు.

ఫరక్కా సమస్యపై బంగ్లా వైఖరికి భారత ప్రభుత్వ విచారం

గౌహతి, సెప్టెంబరు 13

ఫరక్కా సమస్యపై ఇటీవలన్యూఢిల్లీలో జరిగిన సంప్రదింపులలో భారత్ వ్యాయ సమ్మతమయిన, నిర్మాణాత్మకమయిన రెండు ప్రతిపాదనలను చేసినది, ఈ ప్రతిపాదనలను కనీసం పరిశీలించేందుకు కూడా బంగ్లాదేశ్ తిరస్కరించడం దురదృష్టకరమని, విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ టిపిన్ పాల్‌దాస్ నెడిక్కడి అన్నారు.

తూర్పు ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలకు ప్రధాన కేంద్రమయిన కలకత్తా రేవు ఎండిపోవడాన్ని నివారించడం అనునది తీవ్రమైనదని ఆయన చెప్పారు.

కలకత్తా రేవు ఎండిపోకుండా చూచేందుకు విస్తృతంగా సమగ్ర సమీక్ష జరిపిన అనంతరమే ఫరక్కా బ్యారేజ్ నిర్మాణం తలపెట్టబడిందని ఆయన అన్నారు.

భారత్, బంగ్లాదేశ్‌లు పరస్పర ప్రయోజనాలు పరిరక్షణ, మార్పులు చూచేందుకు ఫరక్కా సమస్యపై ఇటీవల

విశాలాంధ్ర

1976 సెప్టెంబరు 14 మంగళవారం

ఇరిగేషన్ రంగంలో లక్ష్యాలు

స్వాతంత్ర్య ఆర్థిక కార్యక్రమం క్రింద ఐదవ ప్రణాళికాంతానికి అదనంగా 50 లక్షల హెక్టార్లకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం నిర్దిష్ట లక్ష్యంగా పేర్కొన బడింది. పై కార్యక్రమం ప్రకటించిన అనంతరం గడచిన ఏడాదిగా ఈ విషయంలో జరిగిన కృషిని సమీక్షించుకొని నిర్దేశిత లక్ష్యాన్ని మిగతా కాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను రూపొందించేందుకు రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు యిటీవల ఢిల్లీలో సమావేశమయ్యారు

ఈ కార్యక్రమంలో నిర్దేశించిన ప్రాధాన్యత దృష్ట్యా వివిధ రాష్ట్రాలలో యిరిగేషన్ పథకాల నిర్మాణంపై కేంద్రీకరణ హెచ్చింది. 1975-76 సంవత్సరంలో వివిధ దశల్లోవున్న మేజర్, మీడియం, చిన్నతరహా పథకాల నిర్మాణాలను పూర్తి చేయడంతో 10 లక్షల హెక్టార్లకు పైగా అదనంగా సాగుభూమికి యిరిగేషన్ సౌకర్యాలను విస్తరించడం జరిగిందని ఢిల్లీ సమావేశంలో తెలియచేయబడింది. ప్రస్తుతం గడుస్తున్న ఏడాదిలో సుమారు మరో 12 లక్షల హెక్టార్లకు నీరు లభింప చేసే పథకాలు అమలు జరుగుతున్నాయనీ, కాగా ఐదవ ప్రణాళికలో తర్వాతి రెండు సంవత్సరాలలోనూ మిగిలిన 28 లక్షల హెక్టార్లకు అదనపు యిరిగేషన్ సౌకర్యాలను విస్తరించడం జరిగిందని ఢిల్లీ సమావేశంలో తెలియచేయబడింది. ప్రస్తుతం గడుస్తున్న ఏడాదిలో సుమారు మరో 12 లక్షల హెక్టార్లకు నీరు లభింప చేసే పథకాలు అమలు జరుగుతున్నాయనీ, కాగా ఐదవ ప్రణాళికలో తర్వాతి రెండు సంవత్సరాలలోనూ మిగిలిన 28 లక్షల హెక్టార్లకు అదనపు యిరిగేషన్ సౌకర్యాలను విస్తరించడం జరిగిందని ఢిల్లీ సమావేశం రాష్ట్రాలను ఆదేశించింది

ఇటీవలి సంవత్సరాలలో నదీజలాల పంపిణీకి సంబంధించిన అనేక అంతర్రాష్ట్రీయ వివాదాలు పరిష్కారం అయినందున పై లక్ష్యం సాధించడానికి అనువైన పరిస్థితు లేర్పడటం గణనీయమైన సానుకూలాంశం అనడంలో సందేహం లేదు పై వివాదాల కారణంగా అనేక రాష్ట్రాల్లో కొత్త ప్రాజెక్టులు చేబట్టడానికి ఎదురైన అభ్యంతరాలు ఆ మేరకు తొలగిపోయిన మాట వాస్తవమే కాని ప్రస్తుతం నిర్మాణంలోవున్న వాటిని పూర్తి చేయడానికి కావలసిన విధులతోబాటు కొత్తవాటికి అదనపువనర్ల సమీకరణ రాష్ట్రాలకు ఒక సమస్యగా వుండనడం కూడా నిర్వివాదాంశమే

ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని యిరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం సత్వరమే పూర్తిచేయడానికి అవలంబించ వలసిన వ్యూహం విషయాన్ని ఢిల్లీ సమావేశం కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది. రాష్ట్రాల వారీగా ఈ రంగంలో ~~చేపట్టవలసిన~~ కృషిపై సవివరమైన సమీక్షతో బాటు లక్ష్య సాధనకు ఆ యా రాష్ట్రాలు చేబట్టవలసిన చర్యలను నిర్దిష్టంగా చర్చించడంతో దోహదకారియైన పద్ధతిని ఈ సమావేశం చేబట్టింది

నిర్మాణంలో వున్న ప్రాజెక్టుల పని పూర్తిచేయడానికి ప్రాధాన్యతి యిస్తూనే వున్న ప్రాంతీయ అసమానతలు పెరగకుండా కొత్తవి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించడం జరిగింది. పెట్టుబడులపై త్వరగా రాబడి వచ్చే ప్రాతిపదికపై పథకాలు రూపొందించడం, అమలు జరపడంఅవసరమేఅయినా ఈవర్గీకరణ క్రిందకు రాని దుర్భిక్ష ప్రాంతాలకు న్యాయం కలుగజేయడం అన్న లక్ష్యాన్ని ఢిల్లీ సమావేశం పునరుద్ఘాటించడం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఈ వార్షిక ప్రణాళికలో ఇరిగేషన్, విద్యుత్ రంగాలకు విశేష ప్రాధాన్యం యివ్వబడింది నాగార్జునసాగర్, సమగ్ర పోచంపాడు, వంశధార, తుంగభద్ర ఎగువ కాల్వల పనులను సత్వరం పూర్తిచేయడంతో పాటు శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా మార్చి రాయలసీమ జిల్లాలకు కృష్ణానదీ జలాలను మళ్ళించడానికి కృషి జరగవలసివుంది. కృష్ణా గోదావరి జలాల పంపిణీ వివాదాలు పరిష్కారమైనందున కొత్త ప్రాజెక్టులను నిర్మించుకోడానికి కలిగిన అవకాశాలను వినియోగించుకోవలసివుంది ఏటితోబాటు భూగర్భ జలాలను వెలికితీయడం, విద్యుత్పత్తిని పెంచడం వగైరా కార్యక్రమాల ద్వారా కూడా అదనపు యిరిగేషన్ సౌకర్యాల కల్పనకున్న వనర్లను ఉపయోగించుకోవాలి ఈ అన్ని పనులకు కేవలం రాష్ట్రంలోని ఆర్థిక వనర్లే సరిపోవన్నది సువిదితమే. ఢిల్లీ సమావేశంలో రాష్ట్రాల ప్రతినిధులు కోరినట్లు ప్రాధాన్య క్రమం, ప్రయోజనాల ప్రాతిపదికపై కేంద్రం ఉదారంగా సహాయ సహకారాలు అందజేసి నప్పుడే యిరిగేషన్ రంగంలో ఈ లక్ష్యాలను పూర్తి చేయడం సుసాధ్యం

గొప్ప తిరుగుబాటుకవి కాజీ నజ్రుల్ ఇస్లాం

[కాజీ నజ్రుల్ ఇస్లామ్ గొప్ప తిరుగుబాటుదారు. ఆయన జీవితం ఒక అఖండ జ్యోతి వంటిది" దాని వెలుగు భారతీయుల మానసికాకాశంలో సదా జాజ్వల్యంగా ప్రకాశిస్తూ వుంటుంది. భారతదేశ మంతటా, ప్రత్యేకించి ఆయన పుట్టిన గడ్డ బెంగాల్లో, ఆయన మృతివల్ల ప్రజలు విషాదంలో మునిగి ఉన్నారు. భారత ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రులయిన హీరోలలో కాజీ నజ్రుల్ ఇస్లామ్ ఒకరు.]

నజ్రుల్ తొలిరచనలు 'ముస్లిం భారత్' అనే ఎముకల బెంగాలి పత్రికలో ప్రచురింపబడ్డాయి. ఆయనకు అనతికాలంలోనే, భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ సంస్థాపకుల్లో ఒకరైన శ్రీ ముజఫర్ అహ్మద్‌తో పరిచయం ఏర్పడింది దరిమిలా అది గాఢతరమైంది అప్పట్లో, విగ్రహారాధనను వ్యతిరేకించే యువకులు కొందరు 'కర్తాల్' అనే పత్రికను నిర్వహిస్తూండేవారు ఆ యువకబృందంతో నజ్రుల్‌కు పరిచయం కలుగచేయబడింది.

తిరుగుబాటు తత్వానికి బాహ్య చిహ్నమనదగిన రెగిన జుట్టు అత్యంత సహజ సిద్ధంగా అల్లిన సౌష్ఠవ సన్నివేశాలూ. వాత్సల్యస్నిగ్ధమైన ఉత్సాహోద్వేగాలు, అనాయాసంగా అలవోకగా చెప్పినా అద్భుతంగా వుండి, పరుసరుకు ఒడిగే పాటల్లోగల మహత్తరమైన నేర్పు కలిగిన కాజీ నజ్రుల్ ఇస్లామ్, మహాప్రతిభాశాలిగా పరిణమించడంతూనే మానవత్వం రూపుగొన్న వ్యక్తిగా, స్నేహ పాత్రుడుగా, హాస్యప్రియుడుగా కూడా అందరి ప్రేమాదరాలనూ చూరగొంటూండేవాడు దేశం బాగా సత్వంలో ప్రస్ఫుటమవుతున్న ఆ తరుణంలో కాజీ ఒడ్డున ఎలా నిలబడిగలడు? ప్రజల ఆశయమ ఆ కాంక్షలనూ ఎలించవలెయ్యడానికి స్వాతంత్ర్య పోరాట ప్రవాహంలోకి తానూ దూకాడు.

విశ్రాంతి నెరుగని కవి

ఆలాగ, 1920 దశకం తొలిసంవత్సరాల్లో, కాజీ నజ్రుల్ ఇస్లాం, కాషాయ వస్త్రాలు ధరించి, తన గీతాలు ఆలపిస్తూంటే శ్రోతలు ఉరూతలూగి పోయేవారు 1922 సంవత్సరాంతం నాటి పుటన ఒకటి నాకుజ్ఞాపకం వస్తోంది. అది కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాల ఆవరణ క్రికెట్ గ్రౌండ్‌కు సమీపంలో నజ్రుల్ గొంతెత్తి వుద్రేకంగా తన గేయాలు వుత్సాహపరంతో ఆలపిస్తూంటే శ్రోతలు మంత్రముగ్ధులై వినడం నా స్మృతి ఎఱంగోకి వస్తోంది.

పారతంత్ర్య కృంఖలాలు బద్దలు చేస్తాం! పాలకులు రుధిరించే భయకోదంతం చెలా నటా నిరిచేస్తాం! ఉరికంబాలకేక్కిస్తాం! భయాన్నే కుమ్మేస్తాం! మృతదేశాన్ని తిరిగి జాగృత మొనరిస్తాం! అలా ఆయన పాడుతూంటే, ఆయన ఆలాపాలు నాట్యం చేస్తూండేవి తీరని వ్యథతో పారమెరగని ప్రేమతో ఆయన శరీరం యావత్తూ భావోద్రేకంతో ఊగిసలాడుతున్నట్లుండేది. ఒక్క మాట మాత్రమే ఆ జీవితాంతమూ మరవలేని మహనీయాన్వితా దృశ్యమది

తన తొలి గేయాల్లో ఒక దానిలో "నేను విద్రోహిని, నేను పరమాత్ముని విద్రోహి శపథమును" అని ఆయన ప్రకటించుకున్నాడు. తిరుగుబాటుదారు" అన్న మాట ఆయనకు ఎంతో సమంజసంగా సంపూర్ణంగా సన్నముతుంది ఆయన హృదిలో సదా ఎలోకుపానులు చెలరేగుతున్నటే వుండేది. దోషిత దృక్కులైన కొందరు విమర్శకులు నజ్రుల్ ఇస్లాం కవిత నశ్వరమైనదనీ, నాటకాలకాలం

శ్రీ హిరేన్ ముఖర్జీ

నాటు నిలిచేదికాదనీ విమర్శించినప్పటికీ విశ్వ కవి రవీంద్రనాథ్ టాగూరు మాత్రం నజ్రుల్ పట్ల ప్రేమాసురాగాలు ప్రదర్శించాడు. నలోపిదిలో సమ్యుక్త భారతకు ప్రకాశించే నజ్రుల్ అసాధారణ ప్రతిభను ఆశీర్వదించాడు

నజ్రుల్ ఆవేశం ఆ వేగం, ఉద్రేకమైన ఉద్రేకం, ఉద్వేగం, ప్రజల దుస్థితిపట్ల వేగ ఎరుగని అసహనం, "పీడిత తాడిత జన హాహాకారం నినాదం ఉద్భవించేదాకా, విరంకుశుల దాష్టీకం తుదముట్టేదాకా" విశ్రమించనన్న ఆ యన దృఢ సంకల్పం భారత ప్రజలను ముగ్ధులను చేసేవి.

43 ఏళ్ళ వయస్సులో, కవిత్వ ప్రస్థానాన్ముగ్ధుళ్ళ దశలో వున్న తరుణంలో నజ్రుల్ ఇస్లాం వాణి మూగబోయింది. అయితేనేం, ఉత్తేజానికి, ఉద్రేకానికి, మనసంస్కృతులనరు జీవనానికి, నవజీవనంకోసం కలాన్ని కత్తిగా ఝుళిపించిన సమరశీల కవితకు ప్రతీకగా, తన ప్రజలను మారిన తీరాలకు ఆహ్వానించే వాణిగా ఆయన నిలిచాడు

భారత స్వాతంత్ర్య పోరాటంలోకి దూకి బ్రిటిష్ జైళ్ళల్లో మగ్గుతూ దేశంలో తనచుట్టూ వున్న ప్రజలు పడుతున్న అన్ని కష్టాలను గుర్తించి పోషణిస్తు సిద్ధాంతంవైపూ, పోషణిస్తు ఉద్యమంవైపూ ఆకర్షించ ఇచ్ఛాడు నజ్రుల్ ఇస్లాం. కమ్యూనిస్టులార్టి సర్వత్వ కార్డు తీసుకోకపోయినా యీ గొప్ప తిరుగుబాటుదారు తమతో నివున్న సంగతి ప్రజలకు బాగా తెలుసును.

ఇంటర్నేషనల్ అనువాదం కష్టజీవులకు కవితా నిధి!

మనదేశంలో ప్రజలమధ్య భారతీయ భాష (బెంగాలీ)లో కి ఇంటర్నేషనల్ (అంతర్జాతీయ గేయాన్ని అనువదించిన జాతీయ మహాకవి నజ్రుల్‌నే తెలుసుకోవడం ఎంతటి గర్వకారణం! పీడిత శ్రమజీవుల పక్షిక అయిన 'లాంగలీ' (నాగలి) సంపాదకుడుగా నజ్రుల్ పని చేయడం ఎంతటి గర్వకారణం! వారం వారం ఆ పత్రిక భారత శ్రమజీవుల సమస్యలపై అనేక రచనలు ప్రచురిస్తూ వుండేది. ఆయన 'ధూమకేతు' (తోకచుక్క) పత్రిక సమరశీల పత్రికా రచనకు కొత్త పరిధులూ, ప్రమాణాలూ సృష్టించిందని తెలుపుకోవడం ఎంతటి గర్వకారణం! 43 వ ఏటనే మూగబోయిన ఈ మహాకవి, అన్నటికీ తాకికి సమర్పించిన కవితా నిధి ఎంత అపూర్వమైనది, మహత్తరమైనది!

ఇటీవలి ఆయన ధాయా చిత్రాలను పరికిస్తే శిరిడిపిరిత దృశ్యమే మనకి కనిపించినా అజేయమైన యువకుల పృథగాత్మకతకు, జీవితాన్ని ఉక్కిరి బిక్కిరిచేసే అస్పృశ్యతలకు తిరస్కార భావానికి నజ్రుల్ ప్రతీక.

ధన సంపాదనవల్ల వినరీత వ్యామోహం పెరిగిన ఈ నాటి సమాజంలో, సంపన్న వర్గాలకు చెందిన యువతీ యువకులు విశ్వంభరత్వం, అసహజమనో ప్రకోపాలూ పర్వ సాధారణమైన ఈరోజు నజ్రుల్ తన యొక్క, మానవతాతి యొక్క, పజీవ సక్రియాత్మకతవల్ల గంభీరాలు ప్రదర్శించడం హర్షదాయక విశేషం. పీడిత తాడిత జనం పడేపాట్లవల్ల పానుబూతి, వారు అరిపే పోరాటాలవల్ల కారాత్మ్యం, అన్యాయ, క్రౌర్య, ద్వేషాలవల్ల విరసన, మూఢాచార సంప్రదాయాలపై తిరుగుబాటు, మానవకల్యితమైన సాంఘికార్థిక మతవరమైన అవరోధాలను తిరస్కరించడం. ఇవన్నీ కూడా ఈ నాడు మన జాతి తన పూర్తి ప్రమాణాన్ని చేరుకొనడానికి చేస్తున్న కృషికి ఉత్తేజకరం, దోహదకరం అనడంలో ఎటువంటి సందేహంలేదు.

ఈ సంగీతకారుడు, ఈ స్వాప్నికుడు, పీడిత తాడిత ప్రజాసమూహపాతం వహించి తన మానవిక శక్తులు స్తంభించి పోనంతవరకు జారికోవం కవితామయ సంగీతం, సంగీత భరిత కవిత్వం సృష్టించాడు ఇళ్ళగవుడు కొడుతున్న వృద్ధ జనికి తిండికాలిమ్మని సింహనాదం పూరించాడు. 23 ఏళ్ళ ప్రాయంలోనే విప్లవాగ్నిజ్వలితులు విరజిమ్ముతూ పాఠకులను ఉర్రూతలూపిన అగ్నివీణను రచించాడు. మరికొంత కాలం విషవంశిలో కూడా యదే ధోరణి కొనసాగింది. ఒక్కొక్కచోట మరింత ముందుకి కూడా వెళ్ళి మరింత ఉర్వ స్థాయిని కూడా అందుకుంటుంది

నజ్రుల్ ఘోరంగా విమర్శించినవాళ్ళు సైతం లేకపోలేదు వాళ్ళతన్ని మాటలు పోశారన్నారు. పోజుల రాయుడన్నారు. కాని అటువంటి ఘోర విమర్శకులు సైతం అతని అవేశోద్వేగాలు చిత్తశుద్ధితో కూడిన వన్నాడు, స్వకీయ స్వభావత కలిగినవన్నాడు. అయితే, ఆయన హృదినికలచే తుపాను అరడిని తిరిపేసే వేదనా జాళ్ళకి అంతు చిక్కలేదు.

అయితే ఆయన కాలంలో, దాని పాంచాలి సాహిత్యపూర్వరంగంలో, ఆయన సాహిత్యకృషి ప్రధానమైన ఓ ముందంజ అన్న సంగతిని, రీతిలోనూ, వస్తువులోనూ కూడా ఆయన కవిత గొప్ప మార్పు మ తెచ్చిందనీ, ఉద్దేశ్యమైయున్న జాతికి ఒక నవజ్ఞానిని కలిగించినదనీ మాత్రం అందరూ కూడా అంగీకరించారు. ఒక్క రవీంద్రుడిని మినహాయిస్తే ప్రజాకవి అని పిలవదగినవాడు నజ్రుల్ ఒక్కడే.

నజ్రుల్‌కి నచ్చిన హీరోలలో శైలజానంద ముఖర్జీ, ముజఫర్ అహ్మద్, పవిత్ర గంగూలీ వంటి యితరులు నజ్రుల్ కవితలో అపారమయిన శక్తి, నవక సుందరమైన సౌందర్యం వున్నాయని పేర్కొన్నారు.

ఆయన ప్రతి కవితలోనూ ప్రతి కవితలోనూ జీవితానందం తొణికిసలాడుతూ వుండేదనీ, అనిపించేదే ఆయన వ్యక్తిత్వ కవి గొడ్డుపోయి వుండేదనీ వారు అభిప్రాయపడ్డారు. నజ్రుల్ ఇస్లాంలోని ఈ లక్షణం కారణమల సాంఘిక బాధితో నిండిపోత వుండటం కలిగిన ఆయన మానవత్వంతో నిండిపోతూ ముడివడివుంది

గీత గేయ రచయితగా (ఆయనయితగా కీర్తుల్లో కూడా రచనలు చేశాడు) ఆయనకి వర్డ్సుయిన్ బాషాపాండుసుండి వచ్చాను స్వీకరించి తన బెంగాలీ పదజాలంలో కలుపుకున్నాడు. బెంగాలి సంగీతంలోకి మూలరీతి ప్రవేశపెట్టిన ఘనత మరే యితరుని కన్న నజ్రుల్‌కే ఎక్కువ చెందుతుంది జానపద భజియాలి సాంప్రదాయక బైరవిలో నజ్రుల్‌కిగల ప్రావీణ్యం సంగతి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

3000 గేయాలు రాసిన మహత్ నజ్రుల్‌కి కాక మరెవ్వరికుంది. వాటిలో ఎక్కువ భాగం అలవోకగా ఆశువుగా చెప్పిన గేయాలే! వీటిని శ్రద్ధ వరిచే అవకాశముండా కాలగర్భంలో కలిసిపోయేవేనా, అన్న చైతన్యంగాని, స్పృహగాని ఎక్కడా వుండేదికాదు. ఆత్మ చైతన్యం కలిగిన కళాకారుడు చేసే రచనకాదనీ, ఆ క్షణాన అవసరానికి, సందర్భోచితంగా రాసి యిచ్చే గేయాలే ఎక్కువ. అటువంటి చైతన్య స్పృహలోనే ఆ రచనలు చేసివుంటే, అవి మరింత విజ్ఞత కలిగి ఆలోచనను రేకెత్తించి, ఉత్తేజం కలిగించే విగా ఉండకపోవా?

ఇస్లాం సంప్రదాయాలను విడిచిపెట్టకుండానే 1923 జనవరిలో హిందూ యువతి (ప్రమీలాదేవి గుప్తాను నజ్రుల్ పెళ్ళిచేసుకున్నాడు. మొదట్లో బోషలిజం వంక ఆకర్షితుడైనా, తదుపరి జీవితంలో సర్వమత సహనం అలవరుచుకొని, భక్తిలోపైతం మునిగి, చివరకు కాళికాదేవిపై భక్తి గీతాలుకూడా రచించి, అప్పటికీ, ఇస్లాం మత ధర్మాన్ని విడిచిపెట్టక, చిట్టచివరకు "మానవమతా" పి కట్టబడ్డాడు

విరామమెరుగని కవిత్వ సృష్టికర్త

నజ్రుల్ చేసిన కవితా సృష్టి నిజానికి ఒక జీవితానికంటే ఎక్కువ ఆత్రంతో ఎంత వేదనకు గురైనాడో ఏమో తన 43వ ఏటనే స్పృహ కోల్పోయాడు. తన కూ, తన చుట్టూవున్న ప్రజలకూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు రవ్వంత తక్కువైనా అంగీకరించజాలని తిరుగుబాటుదారు,యీ విద్రోహిణ్ణ ప్రపంచంలో ఎంతటి మూల్యం చెల్లించాల్సి వుంటుందో స్వానుభవంలో తెలుసుకున్న వాడు నజ్రుల్ ఇస్లాం.

చాందసమౌఢ్యాన్ని, అసందిగ్ధంగా విరసించడంకుకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం, సాంఘిక వ్యాయంకోసం అవమరిక రేకుండా ముక్కు కురికినందుకు, కరుగుగా జాలి ఆడబాడుతూండే బెంగాలి గేయంలో సమతోల స్వభావాన్ని దొప్పించినందుకు, సమకోమల మృదు మధుర, మంజుల మనుగణ గీతికా రచనలకు విలక్షణ, విజాతీయ దుఃఖిత జీవితం గడుపుతున్న కూడా

(మిగతా 3వ పేజీలో)

మైనారిటీ ప్రజలలో విశ్వాసం

శ్రీమతి పూరబి ముఖర్జీ విజ్ఞప్తి

బెంగుళూరు, సెప్టెంబరు 13

సమాజంలో మైనారిటీల వాడు తమ ప్రయోజనాలకు భద్రత వున్నదని భావించే విధంగా మెజారిటీ తెలివాడు కృషి సల్పాలని ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూరబి ముఖర్జీ విన్న కోరారు.

జిల్లా కాంగ్రెస్ కమిటి ఆఫీసు బేరర్ల కార్యనిర్వాహక సి సి. లో మైనారిటీ విభాగాల వంటి వివిధ విభాగాల ఆఫీసు బేరర్ల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

కేవలం ఇటువంటి విభాగాలను ఏర్పరచటం వల్లనే మైనారిటీలకు పై విధమైన విశ్వాసం కలుగదు వారికి సహాయ మందించేవారి ప్రయోజనాలను పరిరక్షించాలని ఆమె అన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించాలని పేర్కొంటూ. మైనారిటీలను, వెనుకబడిన తరగతుల వారికి సహాయం అందించేందుకు పశ్చిమ బెంగాలి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు

రాజ్యాంగానికి ప్రతిపాదించబడిన సవరణల గురించి గ్రామీణ ప్రజలకు వివరించవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆమె కోరారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కార్యనిర్వాహక సి సి. సి. అధ్యక్షులు శ్రీ కె. హెచ్. వాటిల్ ప్రసంగిస్తూ. సి సి. సి. లాని విధమ విభాగాలు సక్రమంగా పని చేస్తున్నాయని చెప్పారు.

తూ॥ గో॥ జిల్లాలో పేరుశనగ నూనె ధరల నిర్ణయం

కాకినాడ, సెప్టెంబరు 13

పేరుశనగ నూనెకు ఈనెల 7నుండి అమలయ్యేలా ప్రకటించిన ధరలు అమలులోకి వస్తాయని జిల్లా కలెక్టరు తెలిపారు.

రాయలసీమ జిల్లాలనుండి లభ్యమయ్యే నూనె టోకు ధర 10 కిలోలకు రు. 63, చిల్లరధర రు. 69.60.

ఇతర జిల్లాల నుండి లభ్యమయే 10 కిలోల నూనె ధర టోకున రు. 67, చిల్లర రు. 68.50 స్థానిక మిల్లుల నుండి 10 కిలోల నూనె ధర టోకున రు. 66.25, చిల్లర రు. 67.75 స్థానికమిల్లు పాయింట్లు పద్ధ 10 కిలోల టోకు రు 65.60, చిల్లర రు. 67.

బస్సు ప్రమాదంలో యువకుని మృతి

మదురై, సెప్టెంబరు 13

మదురై పోలీసు సేవకులు ఎదురుగా వున్న రోడ్డుపై ఈ నెల 8 న ఆర్. టి. సి బస్సు క్రింద బస్సు నెక్కబడుతున్న సమయంలో శ్రీ ప్రభాకరానందం అను యువకుడు ఏడి మరణించాడు

ఇతడు పడువల్లి గ్రామాలయంలో ఆపెండరు పని చేస్తున్నట్లు తెలియ వచ్చింది. మదురై యస్. ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తూ॥ గో॥ జిల్లాలో పారిశ్రామిక వాటికలు

లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 13

ఖమ్మం, తిరుపతి, కడప, ఒంగోలులో ఒక్కొక్క పారిశ్రామిక వాటికను నెలకొల్పాలనీ ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నిర్ణయించింది.

రు. 8.62 లక్షలతో వివిధరకాల గుగ్గిళాలను తయారుచేసే కంపెనీని రు. 6.38 లక్షలతో జనతా లాంపులను తయారుచేసే కంపెనీని ప్రైవేట్ రంగంలో నెలకొల్పేందుకు కార్పొరేషన్ అనుమతించిందని నేడు విడుదల చేయబడిన ప్రకటనలో తెలుపబడింది.

చిన్నతరహా పరిశ్రమలు త్వరితగతిన నెలకొల్పబడేట్లు చూసేందుకుగానూ ఖమ్మం, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలలో స్వయం ఉపాధి కల్పనా సమూహాలను నెలకొల్పాలని కూడా కార్పొరేషన్ నిర్ణయించింది.

బలహీనవర్గాలకు, చెందిన పెట్టుబడిదారులకు, విద్యావంతులకు సహాయపడే విధంగా ఈ సమూహాలను నెలకొల్పనున్నారు.

1976-77లో సంయుక్తరంగ పరిశ్రమలపై రు. 30 లక్షలు పెట్టాలని పెట్టాలని కార్పొరేషన్ తలపెట్టింది.

పొనగల్లులో సంయుక్తసమావేశం

పొనగల్లు, సెప్టెంబరు 12

ఇటీవల పొనగల్లు గ్రామములో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసుపార్టీల కార్యకర్తల అభ్యుదయవాదుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెసు నాయకులు శ్రీ పి. భగవాన్ రెడ్డి. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అధ్యక్షత వహించారు. యం డి. సంపదీసు జాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాజయ్య పరిపాలనపై రభీరు పరియు అభివృద్ధికి సహకారం ఉద్దేశాలను వివరించారు. గ్రామాభివృద్ధి ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుటకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

గ్రామాభివృద్ధి కొరకు పెంటనే పురపాలక సంఘంవారు శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే ఆరంభించుట దృష్టికి తీసుకు రావాలని తీర్మానించారు.

అనంతరం గ్రామాభివృద్ధి సంఘాలని ఏర్పాటు చేశారు.

సామర్లకోటలో పాల కల్తీకి శిక్ష

పిఠాపురకోట, సెప్టెంబర్ 12

కాకినాడ మూడవ అడిషనల్ మునిసిఫ్ మజిస్ట్రేటు కోర్టు వారు, శ్రీ బి. ఇ. రెడ్డి సంతోషంలో పాలలో నీళ్ళు కలిపి అమ్ముతున్నందుకు గాను రు. 400/- లు జరిమానా లేక ఆరు మాసములు కారాగార శిక్షను, సుబయ శ్రీ బండారెడ్డి వెంకట్రావు పాలు పారలోసి, పుడి ఇన్స్పెక్టరుతో తగాదా పడినందుకు గాను ఆరుమాసాలు కారాగార శిక్ష, రు. 1000/- జరిమానా విధించినారు. జరిమానా 1000/-లు చెల్లించకపోతే మరో ఆరుమాసాలు కారాగార శిక్ష అనుభవించాలి.

ఈ కేసులను శ్రీ పి శివరావు, పబ్లిక్ ఇన్స్పెక్టరు నిర్వహించారు.

నదులపై కేంద్రం అదుపు

తమిళనాడు అభివృద్ధి మహాసభలో సూచన

శ్రీ కె. టి. రాజు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వేలూరు, సెప్టెంబర్ 13

జల సంపదను గరిష్ట స్థాయిలో పూర్తిగా వినియోగించుకోడానికి దేశంలో అన్ని నదులను కేంద్ర ప్రభుత్వం తన అదుపులోకి తీసుకోవాలని తమిళనాడు కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎ. ముదుగు సందం సూచించారు.

తమిళనాడు రాష్ట్రాన్ని అభివృద్ధి మహాసభను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా సూచించారు.

అన్నా డి యం, కె. పార్లమెంటు సభ్యులు శ్రీ ఇ ఆర్. కృష్ణన్ ప్రసంగిస్తూ కావేరిని గంగతో సంధానం చేయాలని కోరారు.

తమిళనాడు కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. రమమూర్తయ్య ఆ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

ఖమ్మం బ్యాంకు ఉద్యోగుల సమన్వయసంఘం ఎన్నికలు

ఖమ్మం, సెప్టెంబరు 13

ఖమ్మం బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం సర్వసభ్య సమావేశం స్థానానికి "వ్యాసా భవన్" లో ఇటీవల జరిగింది. వచ్చే సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ తనుమోలు గోపాల్ రావు (కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) ఉపాధ్యక్షులుగా శ్రీ టి. ఎ కాశీరావు (సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కార్యదర్శిగా శ్రీ వి. మోహన్‌రావు (స్టేట్ బ్యాంక్) సహాయ కార్యదర్శిగా శ్రీ వి. మధాకర్ (యూనియన్ బ్యాంక్) కోశాధికారిగా శ్రీ డి. వెంకట రామారావు (కెనరా బ్యాంక్) వీరితో పాటుగా 15 గురు సభ్యులు కమిటీలో వున్నారు.

అప్పుతి ఉద్యోగుల సహకార సొసైటి

ఖమ్మంజిల్లా కేంద్ర ప్రభుత్వ అప్పుతి ఉద్యోగుల కో-ఆపరేటివ్ సొసైటి సభ్యుల వార్షిక మహాసభ ఇటీవల అప్పుతి సూపర్నెంటు శ్రీ కమురెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈసొసైటికి గౌరవాధ్యక్షులుగా అప్పుతి సూపర్నెంటు వుంటారు. ఉపాధ్యక్షులుగా శ్రీ వి. రామచంద్రరావు. కార్యదర్శిగా శ్రీ యం. కనకయ్య, కోశాధికారిగా శ్రీ యం. ఏ షరీఫ్‌గారలతో పాటుగా శ్రీయుతులు డి దుర్గయ్య, యస్. కె జానిమియా, జానీ దేవాంజలు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యీ సొసైటిలో 112 మంది సభ్యులుగా వున్నారు.

ఘనా ప్రతినిధివర్గం న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

దేశంలో 10 రోజుల పర్యటన నిమిత్తం ఘనా నుండి ఇద్దరు సభ్యులతో ప్రతినిధి వర్గం నిన్న వచ్చింది. గృహ నిర్మాణ మంత్రి జాక్సన్ నాయకత్వం వహిస్తున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో కేంద్ర గృహ నిర్మాణ, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రమమూర్తయ్య ఆ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

కనీస వేతన చట్టం సక్రమ అమలుకు చర్యలు

అమలాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం విజ్ఞప్తి

అమలాపురం, సెప్టెంబరు 13

వ్యవసాయ కార్మికుల కనీస వేతనచట్టం సక్రమ అమలుకు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అమలాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శెట్టిబలిజ గ్రంథాలయంలో శ్రీ సేపూడి సూరన్న అధ్యక్షతన ఈసమావేశం జరిగింది. గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీయుతులు చింతపల్లి కృష్ణమూర్తి, దూసరి వెంకట సుబ్బయ్య, దేవదానం, కె. కృష్ణారావు తదితరులు మాట్లాడారు.

కనీస వేతన పథకాన్ని చేర్చించుటకు కార్యకర్తలు కార్యక్రమం తీసుకొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలీరేట్లు అమ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

50) ఫారం S.T II.

స్కీము నెం. 298/76

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభదాయకమైన, వ్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు 1 లో తెలియజేయబడిన ఏరియా/రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు, — విజయవాడ - తుళ్ళూరు

షెడ్యూలు II

1.	రూటు (ఐయలదేడు కేంద్రం మరియు పెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు).	విజయవాడ - తుళ్ళూరు. (వయా) పెనుమాక. ఎర్రబాలెం, పిచ్చిగుంట్ల (10 కి మీ)
2.	ఏరియా (ఐయలదేడు కేంద్రాలు, మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లు యొక్క పేర్లు)	
3.	సర్వీసు లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా.	మొఫిసిల్ సర్వీస్ - స్టేజి కారేజి.
4.	పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర రవాణా ఇతర వ్యక్తులుగా గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ వాహనముల సంఖ్య.	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినదిమినహా, ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతోకలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపుతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశించబడినది.
	(ఎ) గరిష్ఠ సంఖ్య	5
	(బి) కనిష్ఠ సంఖ్య	2
	(సి) టైపు	పెలూన్
	(డి) సెటింగ్ కెపాసిటి	44 - 60 సీటింగ్ కెపాసిటి
5.	పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర, లా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడుపదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతోకలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేటి కారేజి సర్వీటు కలిగివున్న ఇతరవ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది. గరిష్ఠ సంఖ్య : 33 కనిష్ఠ సంఖ్య : 11
6.	ప్రత్యేక సందర్భాలలో వచ్చు కూర్పుటానికి వీలుగా సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తంసంఖ్యలో 12½ శాతం రిజర్వుగా ఉంచబడును.
7.	వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు చురుమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశింపబడిన ఎ. సి. ఎస్. అరి. టి. పి డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మెయింటెనెన్సు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8	ప్రయాణీకుల సౌకర్యాలకు, వాటి ఏర్పాటు చేయదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిపక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా పేసెంజరు కోసం ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటిసౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది.
9	రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్సు ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హోల్టింగులు చేయదలచిన ఏర్పాట్లు.	బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.
10	ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా :	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత అగేజీకి అదనంగా వార్తాపత్రికలు పార్శిళ్ళు, వ్యక్తులు పంపదలచిన పార్శిళ్ళు మరియు పోస్టులు మొదలు పంపుటకు అనుమతించబడతాయి.
11	రాష్ట్ర రవాణాసంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా	—

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాదు 20
ది 6.9 1976

(సం.) ఆర్. ప్రభాకరరావు
జోనల్ మేనేజరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణాసంస్థ)

నోటు : స్కీము ఈ దిగువ వాటికి వర్తించదు :

ఎ) టౌన్ సర్వీసు రూట్లలో స్టేజి కారేజి సర్వీట్లు ప్రస్తుతం కలిగివున్నవారు.

బి) ఉద్దేశింపబడిన రూటును 8 కి మీ కంటే మించని ఓవర్ లాప్ చేయు అట్టి రూటు లేక రూటులకు సంబంధించిన వాటిలో స్టేజి కారేజి సర్వీట్లు కలిగి వున్నవారు.

స్వాగతం చెబుతున్నది శ్రీ నరసింహోపాధ్యాయులు : వేదికపై ఎడమనుండి వరుసగా శ్రీయుతులు వెంచు రామయ్య, తక్కెళ్ళ సత్యనారాయణగుప్తా, అనంతవెంకటరెడ్డి, చేబ్రోలు హనుమయ్య

'జాతీయకరణ లక్ష్యాన్ని కాపాడాల్సింది కార్మికులే'

కావలి ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సభలో రవాణా శాఖామంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేకరి]

కావలి, సెప్టెంబరు 13

జాతీయ కరణ లక్ష్యాన్ని కాపాడవలసినవారు కార్మికులేనని, పరిశ్రమాభివృద్ధి ప్రజాక్షేమం కార్మికులమీదే ఆధారపడి వుంటుందని, అలాంటప్పుడు కార్పొరేషన్ లాభాలు గడించినప్పుడు, ఆ లాభాలమీద ఆదాయపన్ను చెల్లించేబస్సులు, కార్మికులకే ఆ ఆదాయాన్ని అందజేయగలమని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య యిక్కడ ఉద్ఘాటించారు.

ముఖ్యంగా ఆర్. టి. సి. కండక్టర్లు ప్రయాణీకులపట్ల గౌరవంగా, మెలకవగా ప్రవర్తించాలని, మంచి ప్రయాణసౌకర్యాలను ప్రజలకు కార్మికులే అందచేయాలని ఆయనకోరారు.

మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య యీనెల 7 వ కావలి ఎడ్జటానికి వచ్చిన సందర్భంగా కావలి ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ వారు డిపో దెదురుగా ఏ. వి ఎం. హైస్కూలు ఆవరణలో బహిరంగ సభ జరిగింది.

సభకు వ్యాయవాది, పట్టణ బ్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ వి. వి. నరసింహోపాధ్యాయులు అధ్యక్షత వహించారు. ఆర్. టి. సి. కార్మిక నాయకులు శ్రీ కోటేశ్వరరావు ఆహ్వానం పలికారు.

రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్యతోబాటు, చిన్నచిట్టి పాడుదల శాఖ మంత్రి శ్రీ ఆసం వెంకటరెడ్డి, శాసన సభ్యులు శ్రీ వెంచు రామయ్య, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ తక్కెళ్ళ సత్యనారాయణ గుప్త, మాజీ శాసనసభ్యులు శ్రీ దావిపాటి మహానంద వేదిక నలంకరించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎంప్లాయీస్ యూనియన్

శ్రీ వి. వి నరసింహోపాధ్యాయులుమాట్లాడుతూ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగుల, కార్మికుల జీతభత్యాల పెంపుదలతోపాటు పరిశ్రమాభివృద్ధి జాతీయ కరణ లక్ష్యాల సాధనను దృష్టిలో పెట్టుకొంటూ పరిశ్రమను నష్టంవచ్చే రీతిలో ఏ కార్య తీసుకొనక దేశభక్తియుతంగా పనిచేస్తుందని. రాష్ట్రాన్ని ముక్కచెక్కలు చేసే తరంగుతో రెండు చిచ్చిన్నకర ఉద్యమాలు సాగినప్పుడు ప్రజాసామ్యపరిరక్షణలోను, తదనాదుఅత్యవసరపరిస్థితి 20 అంశాల కార్యక్రమాన్ని జరపర్చడంలోను, మతవాద, మితవాద శక్తులపై ప్రజల్యోంజరిపే పోరాటంలోను సంపూర్ణ సహకారం అందిస్తూందని అన్నారు.

మంత్రికి మెమొరాండం

అనంతరం యూనియన్ నాయకులు శ్రీ కోటేశ్వరరావు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

కావలి కాలూకాలోని ప్రైవేటు రూట్లన్నీ స్వాధీనం చేసుకోవాలని, నూతన పేస్కేళ్ళను వత్వరం అమలుజరపాలని, ఎక్స్‌గ్రేషియా 8½ శాతం యివ్వాలని, దుణవిమోచన పట్టాన్ని గ్రామీణకార్మికులతోపాటు పట్టణ కార్మికులకు కూడా వర్తింప జేయాలని, జాతీయం చేయబడిన బ్యాంకులనుండి రుణాలిప్పించాలని, ఒంగోలు డివిజన్‌లో రిట్రెంచ్ చేయబడిన కార్మికులను పనిలో పెట్టాలని, కావలిబోనాలోని రిజర్వుహారెస్టులో కేటాయింపతోతున్న ఇళ్ళ స్థలాలలో తమకు కూడా ప్లాటు కేటాయించాలని ఆ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

సభకు కార్మికులతోబాటు పట్టణ ప్రజలు కూడా హాజరయ్యారు.

రు. 9 లక్షలకుపైగా దొంగసరుకుల స్వాధీనం

మద్రాసు, సెప్టెంబరు 12

మద్రాసు కస్టమ్స్ అధికారులు గత నెలలో రు. 9 66 978 విలువగల దొంగవస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకుల్లో కృత్రిమ వస్త్రాలు కూడా ఉన్నాయి.

ఈ సందర్భంగా అరుగురిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని అధికార ప్రకటనలో తెలిపారు.

విప్లవ కవి నజ్రుల్ ఇస్లాం

[2 వ పేజీ తరువాయి]

స్పృహ కోల్పోనంత వరకు కూడా స్వాతంత్ర్యకాంక్షతో విలపిస్తున్నందుకు నజ్రుల్ సంస్మరించబడ్డాడు.

రాబోయే అనేక తరాల తరగడిగా బెంగాలీ యువకులు నజ్రుల్ గీతాలయకు అనుగుణంగా అడుగులు వేస్తుంటూ ముందుకు సాగిపోతారు. ప్రజాంతి అనేది ఆయన దర్శనంలోనే లేదు. బహుశా ఆయన ఆదికయోగేశ్వరుడు కావచ్చు. బహుశా గేయరచయిత అయ్యుండవచ్చు. సంయమనం లోపిత్తిగా ఉండి ఉండక పోవచ్చు. అయితే నజ్రుల్ ఏ జాతికి చెందుతాడో ఆ జాతికి కావలసింది ప్రశాంతికాదు: ఆవేశం, ఆవేశం, ఉత్తేజం, ఉద్వేగం పొందగలశక్తి.

నజ్రుల్ ఇస్లాం ఆ గూడుకువినియోగపరిచి అర్పించాడు గాంధీజీ చేసిన స్వాతంత్ర్య పోరాట కర్మభూమిని అందుకొన్నాడు. దీటులు వాసిన భారత దేశానికి శరీరదుడుగంగా జరం తెచ్చినట్లు, నజ్రుల్ జీవితం జాలువారజేశాడు తనకు వచ్చిన బోధనను బాధామయ ప్రజలకు పంచి యిచ్చాడు. సుభాష్ చంద్రబోసుతోను, ఉత్తర యోధుడుతోను మైత్రి నెరపాడు. హిందూ ముస్లిం ప్రజలందరికీ పరస్పరపరిచయం ఏర్పరించాడనిస్వాతంత్ర్య మహాయజ్ఞంలో సమిధలు కండనీ, సుందర సురుచిర సమజీవన విద్యాలయం కండనీ తన గేయాల ద్వారా ప్రబోధించాడు.

మూడు దశాబ్దాలుగా జీవన్మృతునిలా పడుపుతున్న నజ్రుల్‌ను హిందువులూ ముస్లిములూ అత్యంత గౌరవంగా ప్రేమించారు ఇప్పుడిక అయన లౌకిక జీవనం ముగిసింది అట్టి ఆయన స్మృతిని భద్రపరచుకుంటాడు

నజ్రుల్ భాష బంగ్లాదేశ్‌లో ఓ విప్లవానికి పేరెక్కమయింది (1971). ప్రస్తుతానికి అది మరిమిపోయబడినా, దాన్ని పూర్తిగా రూపుమాపడమన్నది అంత తేలికేమీ కాదు. నజ్రుల్ బంగ్లాదేశ్‌లో నివసించడానికి వెళ్ళినప్పుడు మనమంతా ఆ ప్రయత్నాన్ని హర్షిద్దాం. ముజిబుర్ రహ్మాన్ నిర్వహించిన పునరుద్ధరణ కార్యక్రమంలో బెంగాలీ భాష అత్యున్నత పీఠాన్ని వహించిన కారణం గానే నజ్రుల్ బంగ్లాదేశ్‌కు వెళ్ళడాన్ని మనం హర్షిద్దాం.

ముజీబ్‌ను హతమార్చి, ఆయన వారసత్వాన్ని తుడిచిపెట్టిన అటవికులు సయితం నజ్రుల్ బంగ్లాదేశ్ జాతీయ కవిగా పరిగణించారు. సహజంగా నజ్రుల్ భారతదేశానికి చెందినవాడు. అయినా కూడా, ఆయన శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా, ఆయన్ని భారత దేశానికి తిరిగి తీసుకు రావాలని ప్రయత్నించడ మన్నది భారతదేశం వల్ల ఉచితంగాని, శాంతియుతంగాని కాకపోయింది.

నజ్రుల్ మరణానంతరం, ఆయన మృతదేహాన్ని భారతదేశానికి తీసుకొచ్చి నజ్రుల్ కోర్కెమేరకు తన తల్లి సమాధి ప్రక్కనే సమాధి చెయ్యాలన్న ప్రగాఢ వాంఛతో నజ్రుల్ కొడుకు విమానంలో ఢాకా వెళ్ళాడు కాని, ఢాకాలో యీ వాడు అధికారం వెలగబెడుతున్న అటవికులు అందుకు నిరాకరించారు. బంగ్లాదేశ్‌లో తరిత్ర గమనాన్ని వెనక్కు మళ్ళించాలనీ, భారతదేశాన్ని అడుగడుగున రెచ్చగొట్టాలనీ కాము చేసే ప్రయత్న క్రమంలో బంగ్లాదేశ్ పాలకులు ఈ సందర్భంగా తమ అమానుషత్వాన్నే బయట పెట్టుకున్నారు.

యీటువంటి తుచ్ఛవిషయాలకు కాక నజ్రుల్ ఇస్లాం అతీతుడు మన ఉనికండమంతటా, ప్రత్యేకించి బెంగాలీ భాష మాట్లాడడమే అన్ని చోట్లా ప్రగాఢ విషాద మేఘాలు అవరించాయి, కానైతే ప్రకృతినే తిరస్కరించిన ఆ మహాకవిద్రోహ ఉల్కలు రాలినవే కావులు. మెరుపులు నాగే చోట్లు, మేఘాలు పోగాలే ఎప్పుడు దర్శించబడిన బాధుడైన మానవుడు, సగర్వంగా తన భవితవ్యాన్ని తాను తీర్చి దిద్దుతూ విశ్వసించుకున్నప్పుడు, గందరగోళంలోంచి సమ్యక్ సామాజిక జీవితం రూపొందుతుందని గానం చేసిన నజ్రుల్ పవిత్ర స్మృతి ఆయన జాతి జనుల మనసుల్లో హృదయాల్లో భవిష్యత్తుకు బాటలు తీరుస్తూనారు నిర్వర్తించే నిర్మాణ కార్యక్రమాల్లో చిరంజీవిగా నిలుస్తుంది.

నజ్రుల్ ఇస్లాం మనకిక లేరు. కాని నజ్రుల్ ఇస్లాం కలకాలం వర్ధిల్లాలి.

(తెలుగు : ఉమాదేవి).

సమిష్టి వ్యవసాయ సంఘాలకు ఎల్. ఎం. బి. రుణాలు

మంత్రి బత్తిన సుబ్బారావు సూచన

కొత్తపేట, సెప్టెంబరు 13

కొత్తపేట శ్రీ సత్యనారాయణ థియేటర్‌లో ఇటీవల కోనసీమ సమిష్టి వ్యవసాయ సంఘాల సమావేశం జరిగింది. శాసనసభ్యులు శ్రీపతి డి భానుతిలకం అధ్యక్షత వహించారు.

కొత్తపేట సర్పంచ్ శ్రీ పలవల సత్యనారాయణమూర్తి, పరిపెల్ల సూర్యప్రకాశం, పేడిన సుబ్బారావు, బండారు వెంకట్రాజు, ఎస్. మనోహరరావు స్వాగత వక్తృములు పదిహేడు అనేకమంది సొసైటీల తరపున, ఇండ్ల స్థలముల తంపు, అంకబాముల తంపున కష్టసుఖములు తెలియజేస్తూ వినతిపత్రములు సమర్పించారు.

మాజీ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు సభను ప్రారంభించారు. వగరం శాసనసభ్యులు శ్రీ గడెం మహాలక్ష్మి, రామచంద్రపురం ఎం. ఎల్. ఎ. శ్రీ డి సత్యనారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బోళ్ళ సత్యనారాయణమూర్తి మాట్లాడారు. సహకారశాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మాట్లాడుతూ ఫీడ్లు లేదా సొసైటీలు, పార్మింగ్ సొసైటీలు కాకుండా, జాయింటు పార్మింగ్ సొసైటీలు ఏర్పాటు చేయాలనీ ఎల్. ఎం. బి బ్యాంకులుకూడా రుణాలు విరివిగా యివ్వాలని సూచించారు సన్నకారు రైతులకు రుణాలుయిచ్చి సహాయము చేయుటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

రెవిన్యూ శాఖామాత్యులు శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలలోగడ అనేకం నెలకొల్పి పోవడం, క్రొత్తవిపుట్టుకు రావడం జరుగుతున్నాయని సహకారం పేదవారికి యీ సంఘాల వలన లాభం చేకూరుట లేదని, బహుకొద్దిమందిమాత్రమే లాభం పొందుతున్నారని అన్నారు.

అనేకమందిఅనుభవజ్ఞులతో సంప్రదించిన సమ్మతమైనముదులేని పేదవారికి హరిజనులకు 50 శాతం, వెనుకబడిన జాతులకు 33 శాతం మిగిలినజాతులలోని పేదవారికి 17 శాతం వుండేలాగున పట్టాలు యిచ్చుట సమంజసమని ప్రభుత్వ ఆలోచనలో వుందనిఅన్నారు. బంక భూములుకూడా మూడు రకాలు విభజించి వ్యక్తిగతంగా పట్టాలు యిచ్చి డాబాలు ఫార్మింగు సొసైటీలకు అప్పులు యిచ్చుటకు ఏర్పాటు చేస్తామన్నారు

అందుకు అనధికార కమిటీలు తాలూకా సాయిలో కూడా సహకరించాలని అయన కోరారు.

1976 సంవత్సరంలో 31 వేల కుటుంబాలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు యివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలియజేశారు దేవంపల్లి, ఇసుకపూడి, ఓడిపూడి గ్రామాలకుచెందిన పారిజనులు, వెనుకబడిన తరగతులవారు 50 కుటుంబాలకు వరలో శ్రీ పి నర్సారెడ్డి ఇళ్ళస్థలములకు పట్టాలు పంచి పెట్టారు.

తదుపరి కొత్తపేట స్టేట్ బ్యాంకు వారి ద్వారా మంజూరయిన 6 500 రూపాయల విలువగల 6 జతల ఎడ్లను శ్రీనివాసపేట లోని హరిజనులకు అందజేశారు.

అన్ని యూనివర్సిటీలలో జర్నలిజం కోర్సులు

జబల్‌పూర్ హిందీజర్నలిజంసదస్సు విజ్ఞప్తి

జబల్‌పూర్, సెప్టెంబరు 1

దేశవ్యాపితంగా ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాల్లోను జర్నలిజం ప్రతికా రచన విభాగాలుప్రారంభించాలని యిక్కడ రెండురోజులపాటు జరిగినహిందీ జర్నలిజం సదస్సు నొక్కి చెప్పింది గత 150 సంవత్సరాల నుండీ జరిగిన హిందీ జర్నలిజంపై యిక్కడ చర్చించారు

జబల్‌పూర్ సర్వవిద్యాలయం జర్నలిజం శాఖాధికారం ఈ సదస్సును నిర్వహించింది సదస్సులో వివిధ ప్రాంతాల నుండి అనేక ప్రముఖ జర్నలిస్టులు పాల్గొన్నారు. సదస్సుకు నవభారత్ టైమ్సు సంపాదకులు శ్రీ అక్షయ్ కుమార్ జైన్ అధ్యక్షత వహించారు.

ప్రతికా రచన అభివృద్ధి కొరకు సదస్సు అనేక విషయాలు చేసింది, అని తన్వక అనులు చెయ్యబడతాయని ఆశిస్తున్నామని సదస్సులో పాల్గొన్న ఒక ప్రతినిధి తెలిపారు.

జర్నలిజం విభాగాలు విశ్వవిద్యాలయాల్లో ప్రారంభించడంవల్ల అందులో ఆసక్తిగలవారికి మంచి అవకాశం ఉండటమేగాకుండా అవృత్తిలో ప్రవేశించే వారికి మంచి శిక్షణ పొంది అవకాశం కలుగుతుంది అన్నారు.

అన్నదస్సుడు జర్నలిజంపై శిక్షణా పరిశాలను ప్రాంతీయ రాష్ట్రీయ జాతీయ స్థాయిల్లో విశ్వహిందీపరిషత్ కూడా సదస్సు ఏర్పాటు చేసింది.

జాతీయ స్థాయిలో పాత్రికేయులతోపాటు సూచనగావచ్చే పత్రికల మ్యూజియం ఏర్పాటు చెయ్యాలని, తద్వారా సమాచార సౌకర్యాలకు వీలు వదుతుందని సదస్సు తీర్మానించినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

అలీన దేశాల వార్తాసంస్థ ఏర్పాటు, 'సమాచార్' ఏర్పాటుపై సదస్సు హర్షాన్ని ప్రకటించింది.

సూచనప్రకటన రేట్లను వెంటనే ప్రభుత్వం అమలు పరచాలని సదస్సు డిమాండు చేసింది.

అలీన వార్తాసంస్థలో ఇంగ్లీషుతోపాటు యితర అభివృద్ధిచెందిన దేశాల భాషలను వాడుకలోకి తీసుకురావాలని సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సౌకర్యాల కల్పనలో హరిజనవాడలకు ప్రాధాన్యత

మచిలీపట్నం, సెప్టెంబరు 13

మంచినీటి సౌకర్యం, యితర సౌకర్యాలను కల్పించడంలో హరిజనవాడలకుప్రాధాన్యత యివ్వాల్సిందిగా రెవిన్యూ, మత్స్యశాఖ మంత్రి శ్రీ డి సుబ్రహ్మణ్యం రాష్ట్రంలోని పంచాయితీలకు విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడికి సమీపంలోని పర్ణశాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నివర్గాల సముద్ధరణకే ఆర్థిక కార్యక్రమం ఉద్దేశింపబడిందని, బహిరంగ వర్గాలలో హరిజనులు అట్టడుగున పడివున్నారని ఆయన పేర్కొన్నారు

అంతకుముందు, మంత్రి మచిలీపట్నం రేవును సందర్శించి ఒక్కొక్కటి దాదాపు రు 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 10 నౌకల నిర్మాణపు పనిని పర్యవేక్షించారు.

501 సబ్బు

ఇప్పటికీ కోట్లకొలది ప్రజలకు పసందైనది!

ఇదిగో
ఇక్కడే ఉంది నాణ్యతకు
అన్నిటికన్నా గొప్ప ఋజువు

- అంత గొప్పగా శుభ్రపరచి, తెల్లదనం ఇచ్చు శక్తి
- అంత తేలిక ఉతుకు (బట్టలను కొట్టనవసరం లేదు)
- అంతటి దీర్ఘకాలపు మన్నిక

టామ్‌కో ఉత్పాదన కొనుటకు ఉత్తమం
ధర తక్కువ....పని సర్వోత్తమం

OBM-6385-TEL

ది టాటా ఆయిల్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్.

సెవెన్‌హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్ కింగ్స్

ఏండ్లతరబడి అంతర్జాతీయంగా విజయభేరి మ్రోగించింది

విదేశాలలో లక్షలాది మందిని ముగ్ధుల్ని చేసిన అదుపని మీరూ చవిచూడండి — సెవెన్ హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్‌కింగ్స్ సిగరెట్లలో

ఇవి ఉన్నతి శతాబ్దాలనందుకొన్నవి—పరిపూర్ణమైనవి. జాగ్రాదు పన్నెకలిగి, పదునుచేసిన అత్యుత్తమ పొగాకుతో అత్యంత రుచికరంగా తయారుచేయబడినవి ఫిల్టర్ ప్రత్యేకమైన సువాసనను ఆస్వాదించాలని అందరూ అనిపిస్తూనే వుంటుంది.....

సెవెన్ హిల్స్ ఇంటర్‌నేషనల్ ఫిల్టర్‌కింగ్స్. తీరనులేని తృప్తినిస్తాయి... పాటలేని పంతోషాన్ని కలిగిస్తాయి .. ఎందుకంటే పొగాకు విషయం తొలిదంగా తెలిసిన సుప్రభారత్ వారు వీటిని తయారు చేస్తున్నారు గనుక...

నవభారత్ టొబాకో కంపెనీ లిమిటెడ్

భారతీయ సిగరెట్లను విరివిగా విదేశాలలో అమ్మేవారిచే తయారి

STATUTORY WARNING CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

ASP/NBT/768

అలీనదేశాలచే ప్రాంతీయ సహకార మందుల ఉత్పత్తికేంద్రం స్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

మందుల కొరకు బహుళజాతి గుత్తకంపెనీలపై ఆధారపడకుండా పుంటేందుకువీలుగా ప్రాంతీయ సహకార మందుల ఉత్పత్తి సాంకేతిక కేంద్రాలను నెలకొల్పేందుకు అలీన దేశాలు త్వరలో చర్య తీసుకుంటాయి.

ఇటీవల జరిగిన కొలంబో మహాసభలో చేసిన నిర్ణయాల్లో ప్రాంతీయ మందుల ఉత్పత్తి కేంద్రం నెలకొల్పడం ప్రధానమైంది. ఈ కార్యక్రమం అనేక అలీన దేశాలు వర్తమాన దేశాల జాతీయ మందుల ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడంలో గడించిన అనుభవాలను స్వీకరించి రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని అలీన దేశాల సమన్వయ సంఘానికి చెందిన నిపుణులు రూపొందించారు.

జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయస్థాయిలోను మందుల ఉత్పత్తికంపెనీలు ఎప్పుడు చెయ్యాలని నిపుణుల కమిటీ సిఫారసు చేసింది.

శ్రేష్ఠమైన, తక్కువ ధరలకు లభించే మందులను తయారు చెయ్యడానికే ఈ కేంద్రాలు ఉద్దేశింపబడినవి.

ప్రస్తుతం తలపెట్టిన అసలు కార్యక్రమంలో ఆరోగ్య పథకాల్లో మందుల ప్రాత్యత్యవసర వరుకుల జాబితా, మందుల కొనుగోలు, మందుల ముడిసరుకుల కొనుగోలు అంతర్జాతీయ మార్కెట్లో పరిమితం చేయడం, వర్తమాన దేశాల మధ్య సహకార పథకాలు ఉంటాయి

ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజా ఆరోగ్య అవసరాలకు పరిశోధించిన మందులు సరిపోయినంత బహుళ జాతి కంపెనీల పరిక్రమలేదు. పైగా ఎవోకొన్ని దేశాలకంపెనీలు తక్కువస్థాయిపై అభివృద్ధి చెయ్యబడుతున్నాయి.

అధికారయుతమైన జాతీయ మందుల పట్టికను రూపొందించడం వలనేందిగా అసలు కార్యక్రమం అలీన దేశాలకు, తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలకు పిలుపిచ్చింది.

పట్టికను తయారు చెయ్యడంలో ఐదు ప్రధానాంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. అవి దేశంలో వ్యాపించియున్న వ్యాధులను, వ్యాధులతీవ్రత, ప్రాణికూలమైన ఫలితాలిచ్చే మందులకు బదులు మందులు. అనేక మందుల ధరలు, ప్రాంతీయ, స్థానిక ఉత్పత్తుల అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలి. స్థానిక ఉత్పత్తికి గల అవకాశాలు. జాతీయ వ్యాధులు ప్రాతిపదికపై ఆధారపడి తయారుచేసిన అత్యవసర మందుల పట్టిక ఒక దానికి మరొక దానికి వేడ వుంటుంది. అసలు కార్యక్రమం మూడు సూత్రాలను రూపొందిస్తుంది. దీనిపై జాతీయ మందుల పట్టికను రూపొందించాలి.

వాణిజ్యప్రసారాల వల్ల ఆకాశవాణి ఆర్జన పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

1975-76 లో ఆకాశవాణి వాణిజ్య ప్రసారాలవల్ల ఆర్జించిన మొత్తం రు. 6 కోట్లకు చేరుకుంది. అంతకు అంతకుముందు సంవత్సరంకన్నా సుమారు రు. 60 లక్షలు ఎక్కువ.

ద్రవ్య మార్కెట్లో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడిన కాలంలో గణనీయమైన ఈ పెరుగుదల సాధింపబడింది. దానికి తోడుగా టెలివిజన్ పై అధ్వర్యయితి సెంట్లను ప్రవర్తించే పథకంతో దూరదర్శన్ రంగంలోకి ప్రవేశించింది.

మహమ్మద్ అబ్దుల్ రహమాన్ మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

న్యూఢిల్లీలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చీఫ్ రిపోర్టర్ మహ్మద్ అబ్దుల్ రహమాన్ నేడు ఉదయం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 44 సంవత్సరాలు.

ఆయనకు తల్లి, భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు వున్నారు. ఆయ రోజుల క్రితం హైదరాబాదులో ఆయనకు కుమారుడు జన్మించాడు.

గత రెండు మాసాలుగా ఆయన అస్వస్థులుగా వున్నారు. 10 రోజుల క్రితం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో ఆయన చేరాడు.

ఢిల్లీ జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులుగా ఆయన వున్నారు.

తునిలో త్వరలో పాలశీతల కేంద్రం

రాజమండ్రి, సెప్టెంబరు 12

ఇక్కడకు దగ్గరలో వి తునిలో త్వరలో పాలశీతల కేంద్రాన్ని ఎర్పాటు చేయబోతున్నారు.

ఈ కేంద్ర నిర్మాణానికి రు. 14 లక్షలు ఖర్చవుతుందని అంచనా. గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరాం తెలిపారు

రు. 2 లక్షలతో సంపోడవరంలో మరో చిన్న పాలశీతల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతూందన్నారు.

ప్రాసిక్యూషన్లకై ప్రత్యేక డైరెక్టరేటు

హైదరాబాదు, సెప్టెంబరు 12

ప్రాసిక్యూషన్లకై సమిత్తం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నొక ప్రత్యేక డైరెక్టరేటును ఎర్పాటు చేయనున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ అనిస్‌పాషా నేడక్కడ విల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అసోసియేషన్ వార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ పై ప్రతిపాదనను తుదిరూపు మీద్వదానికి ముందుగా యితర రాష్ట్రాలలో ప్రాసిక్యూషన్ సంబంధించిన డైరెక్టరేట్ల ఎలా తీరును ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అంతకు ముందు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. జె. దివాన్ మహాసభను ప్రారంభిస్తూ ఈ డైరెక్టరేట్లను, ఏకేసులో నైనా ప్రాసిక్యూషన్‌కు అనుకూలమైనదాన్ని స్వతంత్రంగా నిర్ణయించేందుకు అధికారాలు వుండాలి అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సామాజిక బాధ్యతను కలిగి వున్నారని, వారికి శిక్షణా సౌకర్యాలు నెలకొల్పాలని ఆయన పేర్కొన్నారు.

కొలంబో అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. ఏ. కొలంబన్ స్వాగతం పలుకుతూ ప్రాసిక్యూటర్లకు మంచి వర్తనను నిర్దేశించుటకు తత్వశాస్త్రాలు కోరారు

చైనా టెలివిజన్‌లో మావో మృత దేహం

పెకింగ్, సెప్టెంబరు 12

చైనా టెలివిజన్ వార్తల కార్యక్రమంలో నేడు మొదటిసారిగా చైర్మన్ మావో సే-తుంగ్ మృత దేహం చూపింపబడింది. చైనా అగ్ర నాయకులందరూ ఎడుస్తూవున్న దృశ్యాలు టెలివిజన్‌లో కనిపించాయి.

ప్రధాని హువాకో-ఫెంగ్ పెనుపులు వణుకుతున్నట్లు, వార్డర్ మెడిసిన్ - ఇంగ్ కన్నీరు కారుస్తూవున్న దృశ్యాలు కనిపించాయి. మావోభార్య మేడమ్ చియాంగ్‌చింగ్ పడన్న పదనంతో బాగా అలసిపోయినట్లు కనిపించారు.

నల్లప్యాంట్, హుటీషు, మెరపు శిల్కు స్కార్ఫ్ ఆమె ధరించారు.

పార్టీ, ప్రభుత్వ అగ్రనాయకులందరూ ఏడుస్తూవున్న దృశ్యాలను ఎక్కువసేపు చూపారు.

ఒక పెద్ద మావో విగ్రహంక్రింద మావో మృతదేహాన్ని వుంచారు. మృతదేహాన్ని గుండె వరకు అరుణ పతాకంతో చుట్టి వుంచారు. ఆయన మృతదేహంపై దజన్‌ల కొలది పుష్పగుచ్ఛాలు వుంచబడ్డాయి.

ఆయన మృతదేహం వెనుక పార్టీ సంస్థల, ప్రభుత్వ నాయకుల పేర్లతో గల పుష్పగుచ్ఛాలను వరుసకొనివున్న సలుగురు సైనికులు నిలబడివున్నారు. మార్షల్ యెహిన్ హాంగ్, మేడమ్ చూన్‌చింగ్‌లింగ్, వంటి వృద్ధనాయకులకు నడ్చలు సహాయం చేయ వలసి వచ్చింది.

ప్రజా ప్రతినిధులుకూడా నాయకులు మాదిరిగానే మావో మృతదేహం ముందు తలవంచి నిర్ఘాంత మూడు నిముషాలపాటు మౌనం పాటించారు.

పార్టీ నాయకులతో పాటు దాదాపు 50 వేల మంది ప్రజలు మావో మృతదేహాన్ని కడపారిగా చూసేందుకు వచ్చినట్టు టి వ్యక్తులు టెలివిజన్‌లో చూపబడ్డాయి.

మావోకు నాయకుల, బంధువుల శ్రద్ధాంజలి

పెకింగ్, సెప్టెంబరు 12

చైర్మన్ మావో భౌతిక కాయాన్ని 60 వేల మంది కన్న దర్శించారని "పీపుల్స్ డైలీ" నేడు తెలిపింది.

"వతతహారితతరు కాంత మధ్య చైర్మన్ మావో దేహం విశ్రమిస్తోంది. ఆయన ముఖం దృఢంగా, ప్రశాంతంగా ఉంది. పైన చైనా కమ్యూనిస్టు పతాకం కప్పబడింది" అని పేర్కొంది.

ప్రధానహువాకోఫెంగ్, పార్టీ ఉపాధ్యక్షుడు వాంగ్‌హంగ్ వెన్‌ల నాయకత్వాన మొత్తం ప్రభుత్వం, పార్టీ నాయకులు మావో శవపేటికవద్ద నిలిచారు.

భార్య స్మృత్యంజలి

మావో నాల్గవ భార్య, పొలిట్‌బ్యూరో సభ్యురాలైన శ్రీమతి చియాంగ్‌చింగ్‌కూడా అక్కడే ఉన్నారు. ఆమె సమర్పించిన పుష్పగుచ్ఛం అన్నిటికంటే అగ్రస్థానంలో వుంది

గోధుమ, మొక్కజొన్న కంకులతో ఆమె సమర్పించిన పుష్పగుచ్ఛంతో పాటు ఈ పత్రం వుంది.

"గొరవనీయుడైన మహోపాధ్యాయుడు చైర్మన్ మావో సే-తుంగ్ స్మృత్యంజలి మీ విద్యార్థి, తోటి కామ్రేడ్ చియాంగ్ చింగ్‌నుండి"

వేరుశనగ నూనె నిల్వలపై పరిమితి విధింపు

తమిళనాడు ప్రభుత్వంచే

మద్రాసు, సెప్టెంబరు 12

రాష్ట్రంలో ఉత్పత్తిదార్లు, డీలర్లు వేరుశనగకాయలు, వేరుశనగ నూనె నిల్వలను అధీనంలో వుంచుకోవడంపై తమిళనాడు ప్రభుత్వం గరిష్ట పరిమితిని విధించింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, దొంగనిల్వలను అరికట్టి, ఆ వస్తువు అందరికీ అందుబాటులో వుండేట్లు చేయడానికి ప్రభుత్వం పైదర్యను తీసుకున్నదని పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వు నిబంధనల క్రింద ప్రతి ఉత్పత్తిదారు, డీలరు తన వద్ద నున్న నిల్వలను ప్రకటించాలి. అలాంటి నిల్వలు పరిమితికి మించి వున్నట్లయితే వాటి విస్వాధీనం చేసుకుంటారు.

ఉత్పత్తిదారులు ఉత్పత్తికి సంబంధించి దాదాపు 15 రోజులకు సరిపడా వేరుశనగకాయ నిల్వలను, 5 రోజుల ఉత్పత్తి నూనె నిల్వలను వుంచుకో వచ్చు. టోకు వ్యాపారి 12.5 టన్నుల విత్తులను లేక 5 టన్నుల నూనెను, చిల్లర వ్యాపారి 2.5 టన్నుల విత్తులను, లేక 0.5 టన్నుల నూనె నిల్వలను వుంచుకోవచ్చని ఆ ఉత్తర్వు పేర్కొంది.

వాణిజ్యార్థ వద్ద వుండే నిల్వలకు సంబంధించి కూడా పరిమితులు, పరిరక్షణను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆయనచెప్పారు.

ఇతర రాష్ట్రాలనుండి వేరుశనగనూనెను పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

వేదలకురుణంమంజూరులో బ్యాంకుల అలసత్వం

భారత్‌గా మీణాభివృద్ధిశాఖకార్యదర్శి శ్రీ నాయుడువిమర్శ

విజయవాడ, సెప్టెంబరు 12

ఆర్థిక కార్యక్రమంఅమలులో బ్యాంకుల బ్రాంచి స్థాయిలో అలసత్వం వున్నదని ఆరోపణలు వస్తున్నాయని యీవిధంగా కాకుండా బ్రాంచ్ స్థాయి అధికార్లు దేశభక్తితో కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జి. నాయుడు నేడక్కడ విజ్ఞప్తి చేశారు.

స్థానిక బ్యాంకు అధికార్ల సమావేశంలో అయన ప్రసంగించారు.

పునర్నిర్మాణ ఇక్యతతో ప్రవేశ పెట్టబడిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు జాతీయ స్థాయిలో బ్యాంకులు ఏ ఉద్దేశ్యంతో ఉపక్రమించాలి వారి చేస్తున్నాయో అదే లక్ష్యంతో బ్రాంచ్ స్థాయిలో అమలు చేయబంలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయన్నారు. కేంద్రస్థాయిలో పెక్కుమార్లు మరియీ ఆరోపణలు వినవస్తున్నాయన్నాడు.

రుణ గ్రహీత ఎంత పేదవాడైతే అంత నమ్మకంగా తిరిగి చెల్లిస్తున్నారని అంతకు ముందు జిల్లా కలెక్టరు శ్రీ సంతానం వెంకటేశం అభిప్రాయం సరయినదని, జాతీయ స్థాయిలో యిదే కానవస్తున్నదన్నారు. ఆర్థిక కార్యక్రమంలో బాగంగా రుణాలను మంజూరు చేయటంలో కాంగ్రెస్ పాలక సందేహాత్మక ధోరణికి స్వస్తి పలికి, "కొంత సాహసాన్ని" చూపాలని ఆయన పదే పదే కోరారు.

రుణాల మంజూరులో, రానున్న కాలంలో బ్యాంకులు అదనపు బాధ్యతలను స్వీకరించవలసిన అవసరం వున్నదని సూచించారు.

జిల్లా కలెక్టరు శ్రీ యస్. సంతానం అధ్యక్షత వహించారు. జిల్లాలో జరిగిన వర్గాల అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు. ఇండియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ కె. యస్. శివరామన్ ఆంధ్ర రీజనల్ మానేజర్ శ్రీ డి. యల్. యన్. మూర్తి తమ బ్యాంకులు చేస్తున్న కృషిని వివరించారు. రిజర్వు బ్యాంకు ప్రతినిధి ఇందులో తమూ తెలిపారు.

గతంలోకంటే మెరుగ్గావున్న భారత ఆర్థిక వ్యవస్థ

రిజర్వ్ బ్యాంకు వివేదికలో వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 12

1976 జూన్‌లో ముగిసిన సంవత్సరంలో వున్నంత మెరుగ్గా భారత ఆర్థిక వ్యవస్థ గతంలో ఎన్నడూ లేదు దరల పుస్తిరతతో కూడిన బాలవరణంలో పొదుపు, పెట్టుబడి అభివృద్ధికు సంబంధించి వున్నత స్థాయిలకు చేరుకుంటున్నాది.

1976 జూన్‌తో ముగిసిన సంవత్సరంలో దేశ ఆర్థిక పరిస్థితిపై రిజర్వు బ్యాంకు వివేదికలో పై విషయం పేర్కొనబడింది

1976-77 సంవత్సరంలో (జులై-జూన్) ఇంకా అధిక అభివృద్ధి రేటుసాధించే శక్తి మన ఆర్థిక వ్యవస్థ కలిగి వున్నదని ఆ వివేదిక తెలిపింది

అధిక స్థాయిలో పొదుపు పెట్టుబడులు ఆహారధాన్యాల నిల్వలను సమకూర్చడం, విదేశీమారక ద్రవ్యనిల్వలు పెరగడంవల్ల, మన ఆర్థిక వ్యవస్థకు ఈ శక్తి సమకూరిందని అ వివేదిక తెలిపింది.

1975-76లో ధరలను అదుపు చేయటం, ప్రత్యేకించిసంవత్సరం మొత్తంమీదధరలు 6 శాతం అగ్గలం ప్రమాణమైన విజయమని పేర్కొంది

1960-61 ధరల ప్రాతిపదికపై 1974-75 లో జాతీయ ఆదాయం పెరుగుదల 0.2 శాతం కాగా 1976 జూన్ మాసంతో ముగిసిన సంవత్సరంలో ఈ పెరుగుదల సుమారు 5.5 శాతం వుంది. 1972 నుండి 74 వరకు ద్రవ్యోల్బణాను ఎదుర్కొన్న అనంతరం ఆర్థిక వ్యవస్థను తిరిగిమామూలు అభివృద్ధి పందాలో పెట్టడానికి ఇది దీలు కల్పించిందన్నారు.

దేశంలో పొదుపు ప్రస్తుత ధరల ప్రాతిపదికపై జాతీయ ఆదాయంలో 13.1 శాతం నుండి 14.5 శాతానికి పెరిగింది. పెట్టుబడులు 14.8 శాతం నుండి 16 శాతానికి పెరిగాయి. నాల్గవ ప్రణాళిక ప్రారంభం తర్వాత పొదుపు, పెట్టుబడులలో యింత హెచ్చు రేట్లు సాధింపబడలేదు.

ఇదేకాలంలో విదేశీ వనరుల లభ్యం మాత్రం 1.7 శాతంనుండి 1.5 శాతానికి పడిపోయింది.

వరుసగా రెండవ సంవత్సరం కూడా విదేశీ వాణిజ్యంలో పెద్ద లోటు కొనసాగి నప్పటికిని, విదేశాలకు చేసే చెల్లింపుల పరిస్థితి గణనీయంగా మెరుగు పడింది. దేశంలో ఇంతకు ముందెన్నడూ లేనంత స్థాయిని విదేశీ మారక నిల్వలు చేరుకున్నాయని వివేదిక తెలిపింది.

దేశంలో అత్యవసర పరిస్థితి విధింపు నూతన ఆర్థిక కార్యక్రమం ప్రకటన 1975-76 లో ఆర్థిక వ్యవస్థకు సంబంధించి మరో ముఖ్యమైన అంశమని, ఆర్థిక పాలన వ్యవస్థను ఎటిష్టం చేసి, కాల పరిమితి గల నిర్దిష్ట కార్యక్రమాలను నడిపించేగా అమలు జరిగేట్లుచేసిన ఆర్థిక కార్యక్రమం ఆర్థికాభివృద్ధికి బాగా తోడ్పడిందని పేర్కొంది.

ఈ అన్ని అంశాల వల్ల 5 వ పంచవర్ష ప్రణాళికలో మిగిలి వున్న కాలంలో నిలకడగా అభివృద్ధి సాధనకు గట్టి ప్రాతిపదిక ఏర్పడిందని తెలిపింది.

అభివృద్ధి ఈ సంవత్సరం అన్ని రంగాలలో సమానంగా లేదు. వ్యవసాయ రంగంలో 8 శాతం, పారిశ్రామిక రంగంలో 5.7 శాతం సాధింపబడింది. వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధి జాతీయ ఆదాయం అధికంగా గమటానికి తోడ్పడింది.

వ్యవసాయ ఉత్పత్తిపై వాతావరణ అదిక్యత ఇంకా కొనసాగుతున్నా, రసాయనిక ఎరువులు, విద్యుచ్ఛక్తి, విరు వంటి అంశాలపై పెట్టుబడులు ఈ సంవత్సరం బాగా పెరిగాయి,

అనుకూలమైన వాతావరణ పరిస్థితులు వున్నా నైట్రోజన్ ఎరువుల వినియోగం ఈ సంవత్సరం తగ్గింది. వార్షిక ప్రణాళికల లక్ష్యం 2.5 లక్షల టన్నులకు కాగా 22 లక్షల టన్నులు మాత్రమే వినియోగించబడ్డాయి.

బొగ్గు, విద్యుత్, ఇనుము, ఉక్కు, సిమెంట్, నైట్రోజన్ ఎరువుల ముఖ్యమైన పరిశ్రమలలో ఉత్పత్తి 10 శాతం పెరగ్గా పెట్రోలియం, ఇతర వినియోగ వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలలో ఉత్పత్తి తగ్గింది,

గిరిజనులకు భూమి, విత్తనాలు పంపిణీ

ఇల్లెందు, సెప్టెంబరు 12

ఖమ్మంజిల్లా ఇల్లెందు పంచాయతీసమితి కార్యాలయంలో ఆగస్టు 30 న జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాదు పూటుకూరు గ్రామానికి చెందిన 31 మంది గిరిజనులకు 56 ఎకరముల మెట్టభూమికి పట్టాలు నొందజేశారు. ఎంతోకాలంగా భూస్వాములైన గిరిజనేతరులు అక్రమ ఆక్రమణలో వున్న ఈ 56 ఎకరములు అందరుభూమిని, నిన్నటి రోజున సబ్ కలెక్టర్ శ్రీ కె. కె. నైగర్, తహసీల్దారు శ్రీయస్. వీరరావు లిడి ఓ. శ్రీ యస్. కాయన్నలు స్వయముగా ప్రదేశమునకువెళ్ళి భూస్వాములను కోలగించి గిరిజనులకు స్వాధీనపరచారు. వి డి ఓ కాయన్న ప్రత్యేక శ్రద్ధ వహించి గిరిజనులకు ఎలా 400 రూపాయలు చొప్పున 1,24,000 లు తక్కువ కాలం రుణాలను మంజూరుచేసుంచి, అ రుణాలకి సరిపడు విత్తనం, ఎరువులు వస్తు రూపేణా, పట్టా సర్టిఫికెట్లతోపాటుగా వారికి కలెక్టరుచే అందచేయించారు. పై రుణాలలో 50 శాతము సమగ్ర గిరిజనాభివృద్ధి నిధుల నుండి సబ్సిడీ యివ్వబడునని విత్తనం, ఎరువులు సప్లయియోగ్య వర్తుకొని మంచి పంటలు పండించుకొనమని గిరిజనులకు జిల్లాకలెక్టరు ఉద్బోధించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కోటేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఉపాధ్యాయ సంక్షేమ వారోత్సవం

ఖమ్మంజిల్లా ఇల్లెందు పట్టణ మందు పంచాయితీ సమితి కార్యాలయంలో మొన్న ఉపాధ్యాయ సంక్షేమ వారోత్సవములను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు.

సబ్ కలెక్టరు శ్రీ కె. కె. నైగర్ ప్రారంభోపన్యాసము చేయగా, ముఖ్యఅతిథిగా హాజరయిన పారెస్టు స్కూలు ప్రిన్సిపాలు శ్రీ పి. యస్. రావు, జూనియరు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ శివారెడ్డి, అధ్యక్షత వహించిన కలెక్టరు ప్రసాదులు ఉపాధ్యాయులు సర్వ్రవర్తన, క్రమశిక్షణ, విధి నిర్వహణ, కార్యదీక్ష, ఓర్పు, నేర్పుల్లో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారిని ఆదర్శంగా పెట్టుకొని భావిభరత పౌరులయిన విద్యార్థులను తీర్చిదిద్దవలసిన బాధ్యతను వహించవలసినదిగా కోరారు. తర్వాత ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పి. సుబ్బారావు మాట్లాడారు.

విద్యా విస్తరణాధికారి శ్రీ యస్. వి. యార్. యస్. శర్మ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

స్వాతంత్ర్య యోధుల కుటుంబాలకు పెన్షను

ఖమ్మం జిల్లా ఇల్లెందు కాలూకా కమ్యూనారం గ్రామానికి చెందిన ఈ క్రింది నలుగురు గిరిజన స్త్రీలు, కీ॥ శే॥ పొడుగు లక్ష్మీనరసయ్య భార్య శ్రీమతి అచ్చమ్మ, కీ॥ శే॥ కాటి లక్ష్మయ్య భార్య శ్రీమతి యర్రమ్మ, కీ॥ శే॥ పాకం అప్పయ్య భార్య శ్రీమతి బుర్రమ్మ, కీ॥ శే॥ కంబాల తండ్రయ్య భార్య శ్రీమతి బొందమ్మలకు ఒక్కొక్కరికి నెలకు 100 రూపాయల చొప్పున ది 3.4.74న తేదీనుండి పెన్షను ఇచ్చుటకు భారత ప్రభుత్వము వారు, ఉత్తర్వులు చేసి పంపిన అర్హత పత్రములను ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ పి వి ఆర్. కె. ప్రసాద్ వారికి ఇల్లెందు పట్టణంలో అందజేశారు. ఈ పెన్షను పొందినవారల భర్తలు పూర్వపు నిజాం పరంకుశ పాలనకు వ్యతిరేకంగా పాల్గొన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని కారాగార శిక్షనుభవించి, తదుపరి కాలంలో మరణించారు. ఇయటి ప్రసంగ మొదలగని ఈ గిరిజన స్త్రీలకు గ్రామసర్పంచ్ శ్రీ పాయం పోచాలు మరియు గ్రామపెద్దలు దాజిరెడ్డిగారలు సహాయపడి ఈ పెన్షను తెలుపుకున్నాయి.

ఈ అభివృద్ధి కార్యక్రమాలను జరపవలసి వారందా బక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభలతో ముగింపకుండా "విందత" గల సంఘ సేవకులతో కమిటీలు ఏర్పాటుచేసి వారి నివేదికలను తీసుకుని వాటి ప్రాతిపదికపై ప్రభుత్వంవర్యాలు తీసుకుంటే జిల్లానాయిలో కొంత వరకు ప్రభుత్వం అలపెట్టిన కార్యక్రమాలు ఎలి జరిగిస్తాయన్నారు.

తాలీయం చేసిన బ్యాంకులు యింకా పేదప్రజలకు సహాయం చేసే పై అరిని పెంపొందించుకోలేక పోతున్నాయన్నారు.

వివిధ కమిషన్‌ల నివేదికలను అమలు చేసి అనంతరం సహాయక ముగింపు సభ జరిగింది.

వాంగ్ హంగ్ వెనకకు చియాంగ్ చింగ్ మద్దతు?

జపాన్ ఊహాగానాలు

టోక్యో, సెప్టెంబర్ 12

మావో వారసత్వం కోసం జరిగే యత్నాల్లో త్రివాదిగా పరిగణింపబడే పీపుల్స్ నాయకుడు, ఉపాధ్యక్షుడియిన షాంఘై నగరపాలక వాంగ్ హంగ్ వెనకకు మావో భార్య శ్రీమతి చియాంగ్ చింగ్ తోడ్పాటు లభించ వచ్చునని జపాన్ విదేశాంగ శాఖ నిపుణులు విశ్వసిస్తున్నారని సమాచార కథనం.

సాంస్కృతిక విప్లవంలో వీరిద్దరూ సన్నిహితంగా పనిచేశారు అయితే మావో లేకుండా తగినంత ప్రభావం కలగజేసేస్థితి ఆమెకు ఉండిలేదని అత్యధిక నిపుణుల భావన. ఏమైనా వాంగ్‌కు బలమైన అధికార పునాది ఉందని వారంటున్నారు.

వచ్చే మూడునెలల్లో చైనాలో అధికార పీఠాల పునర్వ్యవస్థీకరణలో సమిష్టి నాయకత్వం ఎవి పనిచేస్తూ సాగితే మావో అనంతరం చైనాలో మావో విధానాలు కొనసాగుతాయి. అలా జరగకపోతే అధికారం కోసం పోరాటం తప్పదని వారి అంచనా.

మావో చెప్పిన దేశీయ విదేశాంగ విధానాలలో సమిష్టి నాయకత్వం ప్రస్తుతం ఎలాంటి మార్పులూ తీసుకు రావలానికి యత్నించబోదని వారి అభిప్రాయం.

చైనా నాయకత్వ స్థానాన్ని ఒక్కడుగా చేపట్టగల వ్యక్తి ఎవరూ కనుమరుగులో కనిపించడం లేదని జపాన్ పత్రిక "అషాహి షింబున్" పెకింగ్ విలేకరి రాశాడు.

మావో విధానాలు మార్పుచేయడానికి ఎలాంటి ప్రయత్నం జరిగినప్పటికీ ఆ విధానాలు బలపరచేవారు పట్టుదాల్లు కోరే వారి మధ్య ఘర్షణ పోరాటం జరగవచ్చు.

మరణానికిముందువారసుడిపేరుచెప్పడం గానీ, సూచించడంగానీమావో చేసిఉండకపోవచ్చు. లిన్ పియావో తిరుగుబాటు, మరణం తర్వాత వారసత్వ సమస్యను మావో తీవ్రంగా యోచించలేదు. అతికి ఉదాగా ఈ చిక్కు సమస్య పరిష్కారానికి అయన చేసిన యత్నాలన్నీ విఫలమయ్యాయని నిపుణుల భావన.

ఒరిస్సా తుపానులో 150 మంది మత్స్యకారుల గల్లంతు

భువనేశ్వర్, సెప్టెంబర్ 12

నిన్న వచ్చిన బెంగాల్‌కు అనుకునివున్న జిల్లాలపై కోస్తా ప్రాంతంలో తుపాను సంభవించడంవల్ల చేపలు పట్టేందుకై మోటారు బోట్లలో వెళ్ళిన 150 మంది మత్స్యకారులు తప్పిపోయినట్లుతెలుస్తున్నదని బలాసోర్ జిల్లా ప్రధాన కార్యాలయానికి అందిన అధికార వార్తలు యీ విషయం తెలుపుతున్నాయి.

ఈ తుపానువల్ల కోస్తా ప్రాంతాలైన బోగాయ్, బరియాపాలి, జలేస్వాట్‌లలో సాధారణ జీవనానికి ఆటంకం ఏర్పడింది. కొన్ని ప్రభుత్వ భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి

ముందు జాగ్రత్త దృష్ట్యా బోగాయ్‌లోని దాదాపు 100 కుటుంబాలను పల్లపు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

భారీ వర్షాలవల్ల ఉత్తర బాలాసోర్‌లోని వాస్తాలో అనేకా నది పొంగులు వారుతోంది. వాస్తా సమీపంలోని ఒరిస్సా ట్రంక్ రోడ్డు కూడా నేటి ఉదయం జలమయమయింది. బాలాసోర్‌లో బురబురంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది.

తుపానువల్ల కోస్తా ప్రాంతాలలో పెరి కమ్యూనికేషన్సు విచ్ఛిన్నమయ్యాయి.

సహాయ కార్యక్రమాల నిమిత్తం జిల్లా కలెక్టర్ సమర్పిల్లిన్ మహాపాత్రా, తదితు అధికారులు దెబ్బతిన్న ప్రాంతాలకు తరలి వెళ్ళారు.

మళ్ళించబడ్డ విమానం న్యూఢిల్లీకి రావింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

గత శుక్రవారం నాడు లాహోర్‌కు బయలుదేరుతూ మళ్ళించబడిన ఇండియన్ ఎయిర్ లైన్స్ బోయింగ్ 737జెట్ లైనరి విమానం నేటి సాయంత్రం 4 గంటలకు ఇక్కడకు తీసుకరాబడింది.

లాహోర్ నుండి నేటి సాయంత్రం గం. 3-20 నిముషాలకు బయలుదేరింది. విమానానికి ఎటువంటి నష్టం జరగలేదని చెప్పబడుతోంది.

కెప్టెన్ యం. యస్. నారంగ్ కమాండర్‌కో పైలెట్ ఆర్. పి. మిశ్రా, శ్రీ యస్. పి. వర్మ నాయకత్వాన గల ఇండియన్ ఎయిర్ లైన్స్ ఇంజనీర్ బృందం ఈ విమానాన్ని ఇక్కడకు తీసుకువచ్చారు.

గత మూడు రోజులుగా లాహోర్ విమానాశ్రయంలో మళ్ళించబడిన విమానాన్ని తరలి చేసేందుకు ఈ ఇద్దరు పైలెట్లు, ఇంజనీర్లు నేడు ఉదయం లాహోర్ వెళ్ళారు.

వీరు లాహోర్ విమానాశ్రయంలో విమానాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు.

పట్టణ ప్రాంత భూ పరిమితి చట్టం కింద ఖాళీస్థలాల ప్రకటన

కేంద్ర మంత్రిత్వ శాఖ నోటీసు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

1976 పట్టణ భూపరిమితి చట్టాన్ని ఆమోదించిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నెలకొని వున్న ఏ పట్టణ ఎగ్లామరేషన్‌లలోనైనా మిగులు ఖాళీస్థలాలు కలిగి వున్న వ్యక్తులు, చట్టంలోని సెక్షన్ 8 (1) క్రింద ప్రకటనలను దాఖలు చేసే చర్యకు ఆ స్థలాలను కూడా పేర్కొనాలని గృహ నిర్మాణ శాఖ మంత్రిత్వ శాఖ నోటీసులో పత్రికాముఖంగా తెలిపింది.

ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అన్ని కేంద్రపాలిత ప్రాంతాలు ఆమోదించాయి.

ఈ చట్టాన్ని ఆ

ఆర్థిక కార్యక్రమం సత్వర అమలుకు చట్టబద్ధమైన ప్రజా కమిటీల ఏర్పాటు

అదిలాబాద్ జిల్లా అభివృద్ధి మహాసభ విజ్ఞప్తి : పారిశ్రామిక వనరుల ఆధారంగా జిల్లా అభివృద్ధికై కృషి చేయాలని తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

మంచిర్యాల, సెప్టెంబరు 13

మూడవ ఆర్థిక కార్యక్రమం సత్వర అమలుకు చట్టబద్ధమైన ప్రజాకమిటీలు నెలకొల్పాలని, పారిశ్రామిక వనరుల ఆధారంగా జిల్లాఅభివృద్ధికి పూనుకోవాలని ఈనెల 10 వ తేదీన యిక్కడ జరిగిన అదిలాబాదు జిల్లా అభివృద్ధి మహాసభ డిమాండ్ చేసింది.

జిల్లాలో నూలుమిల్లును, సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించాలని కూడా మహాసభ కోరింది. ఇన్కమ్ టాక్స్, అఖిలభారత శాంతి, సంఘీభావసంఘం జిల్లాశాఖల ఆధ్వర్యాన జరిగిన మహాసభకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యం. అర్జునరావు ప్రసంగిస్తూ జిల్లాలో రోడ్డు, రైలు రవాణా సౌకర్యాలను, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలను విస్తరింప చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ బానిసరుండి మంచిర్యాలకు రైలు మార్గాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.

శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ అహ్మద్ జిల్లాలో పారిశ్రామిక వనరులను వివరించి జిల్లాలో నూలుమిల్లు, సిమెంట్ ఫ్యాక్టరీ అమ నెలకొల్పాలని కోరారు.

పోచంపాడు ఉత్తర కాలువ నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. శంకరరావు ప్రసంగిస్తూ జిల్లాలో పేటిపాడు దళిత కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ, పోచంపాడు ఉత్తరకాలువ నిర్మాణాన్ని త్వరితంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. రామారెడ్డి ప్రసంగిస్తూ వ్యవసాయానికి త్వరితంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాశోజు భారత సోవియట్ స్నేహ సంఘంధాలను వివరించారు.

శ్రీ మహేంద్ర ప్రసంగం

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి తగినన్ని వనరులున్నాయని, నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు సత్వర పారిశ్రామికీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శాసనసభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర విజ్ఞప్తి చేశారు.

పాల్గొనాలని పెట్టుబడులు పెట్టవలసిందిగా గ్రామాలలోని దళిత ప్రజలను ఆయన కోరారు.

జిల్లా అభివృద్ధి పథకాలను జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ జి. నర్సింహారెడ్డి సమీక్షించారు.

జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రంలో ఒక కళాశాలను, అదిలాబాదులో ఒక మహిళా కళాశాలను స్థాపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ టి. నాగయ్య కోరారు.

రాష్ట్రశాసన మండలి ఉపాధ్యక్షులు, మహాసభ నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ పయ్యావుల కేశవులు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు చట్టబద్ధ కమిటీల ఏర్పాటును డిమాండ్ చేస్తూ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గంగారాం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జిల్లాకాంగ్రెస్ యువజన కార్యదర్శి శ్రీ సి. రామచంద్రారెడ్డి బలపరచగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆఫ్రికా విముక్తి ఉద్యమాలకు తోడ్పాటు

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సమానత్వాల కోసం, శ్వేతజాతీయుల జాతివివక్షత విధానాలకు వ్యతిరేకంగాను పోరాడుతున్న ఆఫ్రికా ప్రజల విముక్తి పోరాటానికి తోడ్పాటును ప్రకటిస్తూ జిల్లా ఇన్కమ్ కన్వీనర్ శ్రీ రామచంద్రరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

శ్రీ రాజమల్లు ప్రసంగం

మహాసభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రసంగిస్తూ మన దేశ పారిశ్రామికీకరణకు సోవియట్ యూనియన్ విస్వార్థంగా అందజేస్తున్న సహాయానికి అనేక కష్ట సమయాలలో చేసిన నిర్దయాత్మకమైన సహాయాన్ని ప్రస్తావిస్తూ సోవియట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మూడు లోకో మోటివ్స్‌లో పెట్టుబడుల తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్సు, వారణాసి డీసెల్ లోకో మోటివ్ వర్క్సు, పెరంబూరు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తుల జాబితాను తగ్గించి 1975-76 లో నిర్వహణ పెట్టుబడిలో 37.4 కోట్ల రూపాయలు పొదుపు చేశారు.

చిత్తరంజన్ లోకోమోటివ్స్‌లో 1974-75 లో 133 శాతంనుండి 84 శాతానికి 1975-76 లో 84 నుండి 33 శాతానికి ఉత్పత్తుల జాబితాను తగ్గించారు.

ఆ కాలాలను అలాగే నిర్వహించి ఉన్నట్లయితే అదనంగా రు. 22 కోట్లు పెట్టుబడి పెట్టవలసి ఉండేది.

గుండెపోటు మొదటి దెబ్బకే 35 శాతం మరణాలు

బెల్గ్రేడ్, సెప్టెంబరు 13

ప్రపంచంలోని 30 నుండి 35 శాతం మంది మొదటి గుండె పోటుదెబ్బకే మరణిస్తున్నారు.

ఎందుచేతనవగా వారికి కొద్ది తగ్గ చికిత్సలేక కనిపించవు. అందుకు తగిన పరీక్ష చేయించుకోరు. సకాలంలో చికిత్స అభ్యసించరు

ఈ అభిప్రాయాన్ని ప్రముఖ అమెరికన్ హృద్రోగ నిపుణుడు డాక్టర్ డర్క్ జాన్‌సన్ వెలిబుచ్చారు

40 సంవత్సరాలకు పైబడ వారందరూ తమ ఏ మేరకు భద్రంగా ఉన్నదో పరీక్ష చేయించుకోవాలి ఎందుచేతనవగా యిది సకాలంలో కనుగొనకపోతే మరణానికి దారితీస్తుందని అయన అన్నారు.

గుండె కవ్వడికిత్సపై యూరప్ సమాఖ్య అంతర్జాతీయ మహాసభలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడికి వచ్చారు.

గుండె మార్పిడికి బదులు కృత్రిమ గుండె అమరిక

భవిష్యత్‌లో గుండె మార్పిడికి బదులుగా కృత్రిమ గుండె అమరిక సాధ్యం కానున్నదని అమెరికన్ గుండె చికిత్స నిపుణుడు డాక్టరు మైఖేల్ డెబేకీ అన్నారు.

గుండె మార్పిడి పద్ధతివల్ల అనుకున్న ఫలితాలు సాధించబడలేదని అనుభవాలు తెలుపుతున్నాయి అందువల్ల అని యాక్ట్ ఎమ్మెల్సీ కొనసాగించబడాలని ఆయన పత్రికల వారితో అన్నారు.

బ్రిటన్‌లో బాల గర్భిణుల సమస్య

లండన్, సెప్టెంబరు 13

బ్రిటన్‌లో ప్రతి సంవత్సరం 16 సంవత్సరాల వయస్సుగల 5000 మంది బాలికలు గర్భిణులౌతున్నారు,

బాల గర్భాలవల్ల కలిగే ప్రమాదాలు అనుకూల ఫలితాలనుతెలిపే ఉద్యమాన్ని చేపట్టాలని బ్రిటిష్ వైద్య పత్రిక తెలిపింది.

"ప్రస్తుతం మన సమాజంలో సాగుపై సదిగా భావించబడుతున్న ఈ ఆచారంలో జరుగుతున్న అమాయకంగా జరుగుతున్న వాటికి దీర్ఘకాలిక ఫలితాలు చాలా తక్కువగా తెలుస్తున్నవని ఈ పత్రిక వ్రాసింది.

14 లేదా 15 సంవత్సరాల బాలికలకు గర్భం చేయడం దాన్యాకా రహితమే కాకుండా సామాజికంగా ఆసంగీకరమూ, ఆనాధరణీయమని యువజనులవుతున్న బాలుడును ఒప్పించేందుకు ఎవరెవరికీ తెలియకుండా ఉద్యమం చేపట్టాలని ఈ పత్రిక తన సంపాదకీయం ద్వారా ఉద్బోధించింది

"గర్భం, అదికొనసాగినా విచ్ఛిన్నమైనా అది ప్రమాదరహిత మైనదిగానీ, అనుకూల ఫలితాలు విచ్చేదిగానీ కాదని బాలికలు గుర్తించాలి. పైగా ఇటువంటి శిశువుల పెంపకం, పోషణ గురించి తలిదండ్రులకు తడవకుండకూ గుర్తు చేయడం ఏమంత సముచితంగా తన బడదు"

"ఇదేదో అదిగమించ రానిదిగా కనిపించవచ్చు. కాని ఎక్కువ మంది తమ యవ్వనంవల్ల శ్రద్ధ వహించడంవల్ల, ప్రత్యేకంగా దాదాపు ప్రతి సంవత్సరం గర్భిణీ అవుతున్న 5 వేలమంది బాలికలు తమ భవిష్యత్ ఏమిటనే విషయం తెలిస్తే సాధ్యం కాని దేమి వుండదు" అని సంపాదకీయం తెలిపింది.

ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలలో పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ప్రభుత్వరంగ బ్యాంకుల లాభాలు క్రమంగా పెరుగుతున్నాయి 1974లో వాటి మొత్తం లాభాలు రు 28.20 కోట్లు కాగా 1975 కు అవి రు 30.69 కోట్లకు చేరుకున్నాయి.

1974 లో జాతీయం చేయబడిన 14 బ్యాంకుల మొత్తం లాభాలు 22.98 కోట్లు కాగా 1975 కు అవి రు 23.4 కోట్లకు పెరిగాయని విత్త శాఖ ఒక సమీక్ష పత్రంలో తెలిపారు.

మొజాంబిక్‌లో దక్షిణాఫ్రికా విమానం కూల్చివేత

దారెస్సలాం, సెప్టెంబర్ 13

వైమానిక కార్యకలాపాల కోసం ఇద్దరు రోడీషియన్లతో వచ్చిన దక్షిణాఫ్రికా విమానం మొజాంబిక్ గగన తలాన్ని అతిక్రమించగా గస్తీదళాలు దాన్ని కూల్చివేశాయి

మొజాంబిక్‌లోని మాపుటో విమానాశ్రయంలో దక్షిణాఫ్రికా విమానాన్ని బహిరంగంగా ప్రదర్శిస్తున్నారని టాంజానియా వార్తా సంస్థ "పన్‌డే న్యూస్" విలేకరి మాపుటోనుండి తెలిపారు.

విమానంలోని పైలట్ రోడీషియా అధికారి. అతను ప్రస్తుతం పైలట్ అస్పత్రిలో కోలుకుంటున్నాడు. అయిన నెంబ ఉన్న రోడీషియా మేజర్ మరణించాడని తెలుస్తుంది

దక్షిణాఫ్రికా బుకాయింపు

తమ విమానం మొజాంబిక్‌లో కూల్చివేయబడిందన్న వార్తలను దక్షిణాఫ్రికా రక్షణశాఖ కొట్టివేసింది.

అయితే దక్షిణాఫ్రికా రక్షణశాఖ ఎయిర్ క్రాఫ్టును సెప్టెంబర్ 6 న కూల్చివేశామని మొజాంబిక్ సమాచార సంస్థ (ఎ. బి ఎస్) ద్వ నిరాకరించింది. ఆ విమానం పేనా 172 అని రోడీషియా ప్రభుత్వం కూడా అంగీకరించింది. అది మొజాంబిక్ గగనతలంపై ఎందుకు ఎగిరవలసి వచ్చిందో వివరించలేదు.

ఇ. యస్. ఐ ఆస్పత్రుల్లో గణనీయంగా పడకల పెంపుదల

కలకత్తా, సెప్టెంబరు 12

వచ్చేకొన్ని సంవత్సరాలలో ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం ఇయస్.బి.యస్. క్రింద పనిచేసే ఆస్పత్రుల్లో పడకలను గణనీయంగా పెంచడం జరుగుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడు వెల్లడించారు.

పశ్చిమ బెంగాల్ ఇయస్.ఐ మెడికల్ అసోసియేషన్ కు వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఈ పథకం క్రింద దాదాపు 56 లక్షలమంది భీమా చేసుకున్నారని. వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సౌకర్యం కల్గిస్తున్నందువల్ల ఈ ప్రయోజనం పొందుతున్న వారిమొత్తంసంఖ్య దాదాపు 2 కోట్లు వుందని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్‌లో 9 ఇ యస్. ఐ ఆస్పత్రులు వున్నాయని అందులో 2వేలకు పైగా పడకలు వున్నట్లు ఆయన తెలిపారు.

సభలు సమావేశాలు

నల్గొండజిల్లా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యాన శిక్షణా శిబిరం మార్యాపేటలో అక్టోబరు 10 నుండి 19 వ తేదీ వరకు జరుగుతుంది బుర్రకథలు, పేరిణి, గొల్లసుద్దులు, పాటలను తాలూకా వారీగా సెప్టెంబరు 20 వ తేదీలోగా జిల్లా పేర్లు పంపాలి. శిక్షణా శిబిరం ముగింపు రోజు 11 గంటలకు జిల్లా ప్రజా నాట్యమండలి కార్యవర్గం సమావేశం మార్యాపేట కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

గుమాస్తాల, లారీడ్రైవర్ల, క్లీనర్ల, హమాలీ కార్మికుల స్థితిగతుల మెరుగుదలకు చర్యలు

మెదక్ జిల్లా మహాసభలో కార్మిక మంత్రి హామీ

జోగిపేట, సెప్టెంబరు 12

దుకాణాల ఉద్యోగుల స్థితి గతులు మెరుగు పర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగలదని, లారీడ్రైవర్లు, క్లీనర్లు, హమాలీ కార్మికులకు కూడా అన్ని సౌకర్యాలు కల్గించబడ్డాయని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య యిక్కడ అన్నారు.

మెదక్ జిల్లా గుమాస్తాల, లారీడ్రైవర్ల, క్లీనర్ల, హమాలీ కార్మికుల, యితర కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఆగస్టు 27 న జరిగిన ప్రతిభజిల్లా సంయుక్త మహాసభను ప్రారంభిస్తూ, ఆ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ మంత్రి పైవిధంగా స్పష్టంచేశారు.

స్థానిక హన్మాన్ టాకీస్ ఆవరణలో జరిగిన బహిరంగ సభకు ఆంధ్ర ఎడిబ్ ఆల్‌షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషను అధ్యక్షులు శ్రీ పి. భానుదేవ్ అధ్యక్షత వహిస్తూ షాపుగుమాస్తాలకు సమన్యగాపున్న గ్రాట్యూటీ విషయంలో అర్థి నెమ్మ ద్వారా పొందేట్టుగా కల్గించాలని, కనీస వేతనాలను అమలు జరుపేందుకు తాలూకా స్థాయిలో లేబర్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలని కోరారు.

వివిధ కార్మిక సంఘాల పక్షాన మంత్రిని పూలమాలలతో సత్కరించారు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ సులుగంటి నందయ్య స్వాగతం చెప్పారు.

మాజీమంత్రి శ్రీ సి. రాజనర్సింహ షాపుగుమాస్తాల, లారీ డ్రైవర్ల, క్లీనర్ల, హమాలీ కార్మికుల స్థితిగతులను మెరుగు పర్చేందుకు కార్మికమంత్రి చర్యలు తీసుకోవాలన్నారు.

కనిసవేతన సలహా మండలి అధ్యక్షులు శ్రీ కె. కేశవరావు ఉద్యోగులకు నూతన సౌకర్యాలు కల్పించి వారికి ఆర్థిక స్తోమత పెంచాలన్నారు

జహీరాబాద్ గుమాస్తా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కంకయ్య మరి గంటల నిబంధన అమలు జరగాలని, జాతీయపు సెలవులు ఆదివారం సక్రమంగా అమలు కావాలని కోరారు.

జోగిపేట గుమాస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జొన్నాడ మల్లయ్య మహాసభ తీర్మానాలను సమర్పించారు.

సభకుముందుగా మంత్రి శ్రీఅంజయ్యను శ్రీయుతులు శ్రీరాజనర్సింహ, భానుదేవ్, కె. కేశవరావులను జోగిపేటలో తహశీల్ ఆఫీసు నుండి ఊరేగి పూల వర్షంతో తీసుకు వెళ్ళారు.

ఖిల్జీ కాలంనాటి 26 కిలోల మూలె మలు

ఎడెపూం, సెప్టెంబరు 13

ఇక్కడికి 56 కిలోమీటర్ల దూరంలోగల పేరిపూర్ గ్రామంలో విన్న ఒక ప్రాథమిక పాఠశాలకు పునాదులు తీస్తుండగా ఖిల్జీ కాలంనాటి 26 కిలోల వెండి, రాగి నాణెములు దొరికాయి

ఇవి అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంనాటివని అధికారులు చెప్పారు.

రాష్ట్రంలో మిగులుబియ్యం తమిళనాడుకు సరఫరా

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 13

ఆంధ్రప్రదేశ్‌లోని మిగులు బియ్యాన్ని తమిళనాడుకుసరఫరాచేసే అవకాశంవున్నది.

కృష్ణాజిల్లాలో అర్థికకార్యక్రమం అమలు సమీక్ష సందర్భంలో రాష్ట్రమంత్రి శ్రీ పుచ్చపోతు మరెడ్డి ఏడీ విషయాన్ని మూడవ ప్రాయంగా వెల్లడించారు,

రాష్ట్రంలో బియ్యం, ధాన్యం విత్తులు అధికంగా వున్నందున నీటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయాటానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది, తమిళనాడులో యిందుకు సంబంధించి చర్యలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

మిగులు ధాన్యం ఎగుమతిని జాతీయసచివాలయం సమీక్ష సందర్భంలో మంత్రి దృష్టికి అంతకు ముందు తెచ్చారు.

రైతులవద్ద విత్తవున్న ధాన్యంపై రుణాలు ఇవ్వటానికి రు. 100 లక్షలు మంజూరయినట్లు జిల్లాఅధికారులు ఈ సమావేశంలో వెల్లడించారు

రైతులుమండి అప్లికేషన్లు సేకరిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం అమ్ముకు పోవందున రైతు ఇబ్బంది పడకుండా ఈ రుణం మంజూరు చేసినట్లు తెలిపారు.

సోవియట్ దీవిలో జపాన్ పడవ పట్టివేత

టోకియో, (జపాన్) సెప్టెంబరు 13

సోవియట్ ఆధీనంలోవున్న దీవిసమీపాన దొంగచాటుగా చేపలు పట్టిన జపాన్ బోటును సోవియట్ అధికారులు విన్న స్వాధీనం చేసుకున్నారు.

అదుపులో వ్యక్తులున్న ఆ చేపలుపట్టే బోటును "ఎలోరోవు" దీవి వద్ద సోవియట్ గస్తీ నౌక విలిసి పికోటన్ దీవికి మళ్ళించిందని కోస్టా గస్తీదళ సభ్యులు చెప్పినట్లు రాయిటర్ కథనం.

రెండవ ప్రపంచ యుద్ధకాలంనుండి సోవియట్ ఆధీనంలోవున్న 4 దీవులను జపాన్ విదేశాంగమంత్రి కిచిమియాడానా ఇటీవలనే ఒక గస్తీ నౌకలో "తనిఖీ చేశారు. ఈ దీవులు తమ "ఉత్తర భూభాగాలని" జపాన్ వాదిస్తోంది. తమకు అప్పగించాలని సోవియట్‌ను డిమాండ్ చేస్తోంది.

కాల అవసరాల ప్రభావమే రాజ్యాంగానికి సవరణలు

రేడియో చర్చలో ప్రముఖుల అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

రాజ్యాంగానికి ప్రతిపాదించబడిన సవరణలు కాలఅవసరాన్ని బట్టి చేయబడ్డాయి

ఈ అభిప్రాయాన్ని గత రాత్రి జరిగిన రేడియో చర్చల్లో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ కార్యదర్శి శ్రీ ఎ ఆర్ అంతులే, లా కమిషన్ సభ్యులు డాక్టర్ పి కె. త్రిపాఠి, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మూనిస్ రజాలు వెల్లడి చేశారు.

సుప్రీం కోర్టు అడ్వొకేట్ శ్రీ కె. రామమూర్తి చర్చను నిర్వహించారు

రోషనీకు సమానా సమాజం పద్దతులో భారతీయ రూపకల్పన యివ్వబడుతుందని తొలి సారిగా 1973 లో జరిగిన అఖిల కాంగ్రెస్ సభలో పండిత నెహ్రూ పలుపుయిచ్చారని, అప్పటి నుండి అధికార పార్టీ రోషనీకాన్ని కార్యక్రమాల అమలులో తన విధానంగా పెట్టుకున్నదని శ్రీ అంతులే అన్నారు.

దేశంలో అర్థిక, సామాజిక పక్షపాతం తొలగించేందుకు రాజ్యాంగంలో మార్పు చేయవలసి 1971 లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రజల వద్దకు వెళ్ళారని. అర్థికరంగాన్ని సెక్యులరీకరించ రోషనీకాను ప్రవేశపెట్టి ఎక్కువగా యువతకు రాజ్యాంగాన్ని పరిచయపర్చుతున్నామన్నారు.

కోర్టులు ఈ ప్రతిపాదించిన అంశాలవల్ల హైకోర్టుల పనిలో కొంతమేరకు పని తగ్గి పోతుంది కాని సుప్రీంకోర్టు పని భారం పెరుగుతుందని డాక్టర్ త్రిపాఠి అన్నారు

హైకోర్టుల జడ్జీలు సుప్రీం నుండి కొన్ని అంశాలు తీసుకోబడ్డాయని, ఇంతవరకూ హైకోర్టులలో జరిగే పని పని క్రియాశీలతను చూస్తామని, ఈ టిబ్యునల్స్ సుప్రీం కోర్టు అధికారాలకు లోబడి వుంటాయని డాక్టర్ త్రిపాఠి అన్నారు.

"పట్టణీయమవటం" చెందిన సూత్రంలో ఇది అయన అన్నారు

సూత్రం ప్రధాన మార్పు ఏమి లేదన్నారు. ఎందుచేతనగా కార్యనిర్వాహక శాఖ చేసే పొరపాటు, మితిమీరిన పనులను అడ్డుకోవడానికి చేసేందుకు స్వతంత్ర సంస్థ ఏర్పాటు వుంది ఇటువంటి స్వతంత్ర సంస్థలన్నిటిని సుప్రీంకోర్టుకు లోబడి వుంటాయంది ఇదివరకే ఎక్కువ బాధ్యతలున్న సుప్రీం కోర్టు ఎని మరింతగా పెరుగుతుందన్నారు.

దేశంలో విద్యను సమవర్తి అభివృద్ధిపై ప్రతిపాదనలో వున్న సవరణలు అమలుకాల ప్రభావాన్ని బట్టిస్తాయని డాక్టర్ రజా అభిప్రాయపడ్డారు.

జాతి వ్యతిరేకమయిన చర్యగా రుజువైన ఎలాంటి చర్య అయినా సాధారణమైన పనికాకపోయినా అటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు తగిన యంత్రాంగంలో పొందాలని ప్రస్తుత సవరణలో అటువంటి కార్యకలాపాలను నియంత్రించే అధికారం పార్లమెంటుకు కలుగుచేసే అధికారం ప్రధానమైనదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం శ్రీ అంతులే సమాధానమిచ్చారు.

జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తి గాంధీ ప్రజల వద్దకు వెళ్ళి పాత్రను అనుభవించారు. దీనిపై కోర్టులు తమ తీర్పునిచ్చాయని శ్రీ అంతులే అన్నారు.

అత్యవసరపరిస్థితులు లేకపోయినప్పటికీ వ్యక్తిగత చర్య ఎప్పుడూ సాధారణ చర్యగా కాకుండా సాధారణ పరిస్థితుల్లో కూడా జాతి వ్యతిరేక చర్యలను తప్పనిసరిగానూ, బట్టిగానూ అణచివేయవలసిందేనని శ్రీ అంతులే అన్నారు

ఒక చర్య జాతి వ్యతిరేకమైనదా కాదా? అని పరిశీలించే అధికారం కోర్టులకు వుండాలని డాక్టర్ త్రిపాఠి అన్నారు. రాజ్యాంగం కోర్టులకు న్యాయమే కాకుండా ప్రజలకూ, రాజకీయ పార్టీలకు తుదకు ప్రభుత్వానికి కూడా రక్షణనిచ్చేదిగా వుందా అని అయన అన్నారు

రాజమండ్రిలో నీటి సప్లయి స్కీము

స్పెషల్ ఆఫీసర్ వివరణ

రాజమండ్రి, సెప్టెంబరు 12

పట్టణంలో విపీభద్రపురంలో రు 4 లక్షల 10 వేలు అన్నపూర్ణమ్మ పేటలో రు.92 వేలు ఇన్నస పేటలో రు.1 లక్ష 28 వేలఖర్చుతో నీటి సప్లయి స్కీము అమలు జరుపు బడుతుంది. ఈ స్కీముల అమలుకు ప్రభుత్వానికి రెండు లక్షల రూపాయలు ముట్టినప్పటికీ తరువు రూపాయలు కట్టామని నిరభ్యంతరంగా ఇవ్వడానికి 30 శాతం ఎని పూర్తి అయింది 77 మార్పులుగా మొత్తం ఈ పనులన్నీ పూర్తిచేయ బడాయని, ఈ స్కీముల అమలువల్ల సారీళ పేరు మిల్లుకి నిటి సప్లయి నిమిత్తం కట్టే సుమారు 25 30 వేల రూపాయలూ ఈ ప్రాంతానికి లారీల ద్వారానీటి సప్లయికిఅయ్యే 20 వేల ఖర్చూ ఆదా అవుతుంది " అ టూ నిన్న సాయంత్రం రాజమండ్రి పట్టణ అభివృద్ధి పథకాలను వివరిస్తూ స్పెషల్ ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసరు శ్రీ జి. వి నారాయణరావు పత్రికలవారికి చెప్పారు.

ఈ సంవత్సరం మాస్టర్ ప్లానులో భాగంగా కాంపేట మార్కెట్ నుండి పై లంకన్ వరకు రోడ్డు వెడల్పు చేసే పనులు, కందాల చెర్వు బ్యూటిఫికేషన్ పథకం చేపట్టబడ్డాయి వీటి అమలుకు 1.5 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చింది కొటగుమ్మం ప్రాంతంలో కొంత స్థలాన్ని స్వాధీన పరచుకొని నికాల ఎరవి ట్రావిక్ జంక్షన్‌గా రూపొందించే పథకం చేపడతామని, యిందుకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక లక్ష సబ్సిడీ వస్తుందని కూడా ఈ సందర్భంగా తెలిపారు.

పట్టణాన్ని అందంగా రూపొందించే పథకంలో భాగంగా ప్రకాశం పాయింటు, డీలక్స్ సెంటర్ లలో ఓపన్ షేపుమెట్ల్స్ వేసారు దీపాలు ఏర్పాటు చేయబడినాయని ఈ లైట్లలో కొన్ని ఎగాలా యావంలో తాగినాలు వచ్చాయని శ్రీ నారాయణరావు చెప్పారు.

గత 10 సంవత్సరాలలో పట్టణంలో ఎన్నుల రిజిస్ట్రేషన్ జరగలేదు. ఈ సంవత్సరం అన్నదే 5 వార్డులలో రిజిస్ట్రేషన్ ప్రారంభమయింది. ఈ 5 వార్డులు మూలంగా 3 లక్షలు ఆదనంగా రావచ్చు.

మొత్తం పట్టణంలో ఇంట్లో పన్నుల రిజిస్ట్రేషన్ జరిగితే 15 నుండి 20 లక్షల దాకా ఆదనపు ఆదాయం వస్తుంది. కొన్ని సందర్భాలలో అందరి ఎస్టిమేటు చేయబడ్డ 800 శాతం వరకూ పన్నులు పెంచవలసి వస్తుందని కూడా తెలిపారు.

పట్టణంలో అనేక ట్రావిక్ సమస్యలు వున్నాయి ఆర్. టి. సి. బస్సులు, పేసరు మిల్లు లారీలు, టింబర్ లారీల ద్వారా లారీలు వీటివల్ల రోడ్డు రద్దీ ఎక్కువై దెబ్బతినడం ఇతరత్రా హద్దాదులకు ఇబ్బందులు ఏర్పడడం జరుగుతుంది. పై సమస్యలను క్రమబద్ధంగా విస్తృత పద్ధతులలో నడిచేటట్లు చేయాలి జిల్లా కలెక్టరు చైర్మన్‌గా గల ట్రావిక్ అడ్వైజరీ కమిటీ గత రెండు సంవత్సరాలుగా సమావేశం కాలేదు అని చెప్పి పట్టణంలో త్రైస్సు స్కూళ్ళు బస్టరు, రోడ్లు మొదలైన వాటికి 17.6 లక్షలు అన్నారు. ఒక పథకం మంజూరైందని చెప్పారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనరు శ్రీ వి. రాజగోపాలాచార్యులు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ జి బత్యేశ్వరరావు హెల్త్ ఆఫీసరు శ్రీ పి సుందరరావు సమావేశంలో పాల్గొన్నారు. (వి. వి.)

సిరుగుపడి ఒకస్త్రీ మృతి

బూర్గంపాడు సెప్టెంబరు 13

ఇక్కడికి 6 కిలోమీటర్ల దూరంలోవున్న లక్ష్మీపురం గ్రామంలో యీనెల 3 వ తేదీన సిరుగుపడి ఒక స్త్రీ మృతిచెందినట్లు అక్కడ అందిన సమాచారంబట్టి తెలియవచ్చింది.

ఆమె శ్రీ యడివకంటి వెంకటరెడ్డి భార్య శ్రీమతి చిన్నమ్మ. వయస్సు 35 సంవత్సరాలు.

ఖమ్మం జిల్లా వార్తలు

మద్రాసు ఫెర్టిలైజర్ వారిచే పూడూరులో రైతు సదస్సు

పుగాకు, పరిపంటలపై రైతులకు సూచనలు

హైదరాబాద్ జిల్లా మేడిపల్లి మండలాయకి సమితి యందున్న పూడూరు గ్రామంలో ఆగస్టు 30 వ తేదీన మద్రాసు ఫర్టిలైజర్స్ అండ్ రైతు సదస్సు నిర్వహించారు ఈ సదస్సును గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ పరకాల శేషావతారం ప్రారంభించి నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి, ఎరువుల తయారీ పరిశ్రమకు ఎంతో సన్నిహిత సంబంధం ఉందన్నారు. గ్రామం నిరి పంచడంతో తుడూగా గలంటే గ్రామస్థులు మంచి పంటలు పండించాలి పంటలు బాగా పండాలంటే ఎరువులు తప్పక వాడవలసి ఉంటుంది అన్నారు.

మద్రాసు ఫెర్టిలైజర్స్ వారి పలే యితలు కూడా గ్రామాలకు పోయి రైతులకు ఎరువుల వాడకం గురించి తెలియచేయాలన్నారు ఎరువులధరలు అధికం కాకుండా చూడాలని ఎరువుల తయారీ సంస్థలకు సలహా యిచ్చారు. రైతులు కూడా పూర్తిగా రసాయనిక ఎరువుల మీదనే ఆధారపడకుండా కంపోస్టు, పచ్చిరొట్ట, పశువుల ఎరువులను పెంపొందించుకోవాలని సూచించారు

తరువాత మేడిపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి సుమిత్రాదేవి మాట్లాడుతూ సన్నకారు రైతులు ఎక్కువగానున్న ఈ కాగ్రామంలో ఈ విధమైన రైతు సదస్సులు ఏర్పాటు చేసినందుకుమద్రాసు ఫెర్టిలైజర్స్ వారిని ఎంతో అభినందిస్తూ సహకార సంస్థలు ఎరువుల వ్యాపారం చేయాలన్నారు సహకార సంస్థల ద్వారా ఎరువుల పంపిణీ జరిగినట్లయితే రైతులకు తక్కువ ధరలో మంచి ఎరువులు సరఫరాకావటానికి మంచి అవకాశం వుందన్నారు.

ఈ సదస్సులో శ్రీ యం. ఆర్. ఇ ఆర్. వి, వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు, హైదరాబాదులోని శ్రీ కె. వి. కృష్ణమూర్తి రైతు శిక్షణా కేంద్రము. డిప్యూటీ డైరెక్టరు, శ్రీ వి. కృష్ణమూర్తి, అసిస్టెంటు డైరెక్టరు, సస్యరక్షణవారు వ్యవసాయ యాజమాన్య పద్ధతులలో తమ కలిపైన సలహాలను రైతులకందజేశారు. తరువాత మద్రాసు ఫెర్టిలైజర్స్ వారు తమ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై చలన చిత్రాన్ని ప్రదర్శించారు.

తాసదస్సుక

ఇంకా పీడన సాగించడానికి జాత్యహంకారుల కొత్త ఎత్తులు

కిసింగర్, ఓర్స్టర్ మంతనాలపై 'శ్వాపో' విమర్శ

దార్ ఎస్‌సలాం, సెప్టెంబరు 13

దక్షిణాఫ్రికా ప్రధాని పీటర్ ఓర్స్టర్ అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ తర్వాత "ప్రజలపై జాత్యహంకారుల పెత్తనం, పీడనను పెంచి నాశనం కావిసలు చేయడం కొత్త ఎత్తు తప్ప మరేమీకాదు" జింబాబ్వే విముక్తిసంస్థ నాయకుడు రాబర్ట్ ముగాబే ఆరోపించారు.

'జింబాబ్వే సమస్యకు శాంతియుత పరిష్కారం కావాలని కిసింగర్ నిజంగా కోరుకుంటే జింబాబ్వేనుండి ఉపసంహరించుకోవాలని జాత్యహంకారులను ఆయన హెచ్చరించి ఉండాల్సింది.

"దక్షిణాఫ్రికా వాడు గనక చిత్తశుద్ధితో ఉంటే ప్రజలను పీడించే జాతి వివక్ష వ్యవస్థను తగ్గించి ఉండాల్సింది అని ఆయన నిన్న ఇక్కడ అన్నారు.

కొద్ది నెలల్లో అత్యధిక భాగం విముక్తి

జింబాబ్వేలో అర్థధిక భాగాన్ని కొద్ది నెలల్లో తమ సంస్థ "శ్వాపో" విముక్తి చేయగలదన్నారు.

రాజధాని సిందోర్‌కో సహా దేశంలోని కీలక గెరిల్లాలు పొచ్చుకుపోతున్నవనీ కిసింగర్ మధ్యవర్తిత్వానికి యిక్కడి జాతీయతంత్రవాదులు పిలిచిన దక్షిణాఫ్రికా సేన వారిని అడలేకపోతుందని చెప్పారు.

జాత్యహంకారులను రక్షించేందుకు తంటాలు

ఆఫ్రికా దక్షిణాన "జాత్యహంకార ప్రభుత్వాలను రక్షించుకునే యత్నంగా" ఓర్స్టర్‌తో కిసింగర్ తర్వాత సాగిస్తున్నారని ప్రజలు పాయం వారికి స్పష్టమవుతోందని రోడీషియన్ వార్తా సంస్థ టాస్ వ్యాఖ్యానించింది.

"అమెరికా సైనిక రాజకీయ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవటానికే కిసింగర్ తర్వాత ఉద్దేశించిన ఐదాయని వాషింగ్టన్‌నుండి టాస్ విలేకరి పంపిన కథనంలో వ్యాఖ్యానించారు.

ఆఫ్రికా దక్షిణాన "అమెరికా జోక్యం చేసుకుంటుందని" ప్రజల ప్రజాస్వామ్యాలు నమ్ముతున్నట్లు పేర్కొన్నారు.

కామన్ మార్కెట్ వత్తాసు

బ్రిస్సెల్స్ (బెల్జియం) సెప్టెంబరు 13

నేడు దక్షిణాఫ్రికాలో ప్రారంభమయ్యే జాతీయ తరగతిని తాము ఎక్కడగీవంగా అమోదించాం.

కామన్ మార్కెట్ విదేశాంగ మంత్రుల సభ నిన్న పూర్తి మద్దతు నిచ్చింది.

జింబాబ్వే జాంబియా. దక్షిణాఫ్రికాలో కిసింగర్ యత్నాలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోవాలని వారు తీర్మానించుకున్నారు

విమానం మళ్లింపులను వ్యతిరేకించాలని అంతర్జాతీయ తరగతిని తాము ఎక్కడగీవంగా అమోదించాం.



ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన స్కౌట్స్, గైడ్ల సమావేశంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, జీపులో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారీ కూడా నిల్చొనివున్నారు

వరకట్నానికి వ్యతిరేకంగా యువతుల ఉద్యమం

హైదరాబాదు యువమహిళాసదస్సు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు సెప్టెంబరు 12

ఉద్యోగాలలో స్త్రీలకు 25 శాతం రిజర్వేషన్లను ప్రకటించాలని, విద్యా సౌకర్యాలను విస్తృతం చేయాలని ఉద్యోగినుల వసతి గృహాలను ఎక్కువగా తెరవాలని, వరకట్నం ఇచ్చి పుచ్చుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని, అశ్లీల సాహిత్యాన్ని నిషేధించాలని అఖిల భారత యువజన సమాఖ్య, హైదరాబాదు యువ మహిళా విభాగం ద్వితీయ సదస్సు డిమాండ్ చేసింది

వేడిక్కడ వైఎం సి.ఎ హాలులో జరిగిన యువమహిళా మహాసభను యూత్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ కుమారి జానీ రెడ్డి ప్రారంభించారు.

సదస్సుకు కుమారి రాంభట్ల అరుణ కుమారి సుస్మ కుమారి జయశ్రీతో కూడిన అధ్యక్షవర్గం వ్యవహరించారు.

వారం రోజులపాటు జరుగుతున్న వరకట్న వ్యతిరేక వారోత్సవం ముగింపు సందర్భంగా యీ సదస్సు జరిగింది

ఇది జరుగుతున్న హాలుకు అమరజీవి జమునారాణి హాలు అని పేరు పెట్టారు

వరకట్నానికి వ్యతిరేకంగా పోరాడటంలో ధైర్యంగా నిలబడి వరకట్నం తీసుకొనే వారిని పెళ్లి చేసుకోకుండి తమ తల్లిదండ్రుల ఉద్యోగాలలో స్త్రీలకు 25 శాతం రిజర్వేషన్లను ప్రకటించాలని, విద్యా సౌకర్యాలను విస్తృతం చేయాలని ఉద్యోగినుల వసతి గృహాలను ఎక్కువగా తెరవాలని, వరకట్నం ఇచ్చి పుచ్చుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని, అశ్లీల సాహిత్యాన్ని నిషేధించాలని అఖిల భారత యువజన సమాఖ్య, హైదరాబాదు యువ మహిళా విభాగం ద్వితీయ సదస్సు డిమాండ్ చేసింది

వేడిక్కడ వైఎం సి.ఎ హాలులో జరిగిన యువమహిళా మహాసభను యూత్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ కుమారి జానీ రెడ్డి ప్రారంభించారు.

సదస్సుకు కుమారి రాంభట్ల అరుణ కుమారి సుస్మ కుమారి జయశ్రీతో కూడిన అధ్యక్షవర్గం వ్యవహరించారు.

వారం రోజులపాటు జరుగుతున్న వరకట్న వ్యతిరేక వారోత్సవం ముగింపు సందర్భంగా యీ సదస్సు జరిగింది

ఇది జరుగుతున్న హాలుకు అమరజీవి జమునారాణి హాలు అని పేరు పెట్టారు

వరకట్నానికి వ్యతిరేకంగా పోరాడటంలో ధైర్యంగా నిలబడి వరకట్నం తీసుకొనే వారిని పెళ్లి చేసుకోకుండి తమ తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా వివాహాలు చేసుకున్న యువతులు పాల్గొన్నారు. ప్రకటించాలన్నారు. వాణిజ్య ప్రకటనలకు స్త్రీని సెక్సువలైజ్ చేయడం వల్ల అసభ్య ప్రకటనలు ప్రకటించారు.

నేటి ఆర్థిక వ్యవస్థే ఈరోజున్న ఆర్థిక అసమానతలన్నింటికీ మూలకారణమన్నారు.

వరకట్నానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని నిర్మించాల్సి దిగా, గ్రామీణ యువతుల్లో చైతన్యాన్ని కలుగజేసేందుకు వారిని అక్షరాస్యుల్ని చేసేందుకు పూనుకోవాల్సిందిగా అఖిల యువ మహిళ కోరారు.

ప్రముఖ నవలా రచయిత్రి శ్రీమతి వరిమళా పోమేశ్వరి ప్రసంగిస్తూ తరతరాలుగా వస్తున్న పాంపిక వ్యవస్థ స్త్రీ పరిస్థితిలో మౌలికంగా ఎట్టి మార్పునూ తమకాలేక పోయిందన్నారు నవలల్లో, సాహిత్యంలో అశ్లీలంవల్ల స్త్రీలు తమ ఆగ్రహాన్ని ప్రకటించాల్సిందిగా ఆమె కోరారు బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు వ్యతిరేకంగా స్త్రీలు పోరాడాల్సిన అవసరాన్ని కూడా ఆమె నొక్కి చెప్పారు.

జాతీయోద్యమంలో మహిళ నిర్వహించాల్సిన పాత్ర ఎంతైనా వుంది. ఆ కర్తవ్యంలో ముందుకుసాగుదాం" అన్నారు శ్రీమతి వరిమళా పోమేశ్వర్, అఖిల భారత యువ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి కె. విజయలక్ష్మి. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ పుల్లారెడ్డి, శ్రీ కె ప్రభాకర్‌రెడ్డి యువజన సంఘాలకు శ్రీ నర్సింగ్. ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి వి. రాం నర్సింహారావు వదస్సులో తమ సందేశాలిచ్చారు.

నగర యువ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి డి. ప్రేమావతి సమర్పించిన నివేదికపై కొంతమంది చర్చలో పాల్గొన్నారు. స్త్రీలకు విద్యోగ సమస్యను పరిష్కరించేందుకు నిర్దిష్ట చర్యలను తీసుకోవాలని, నగరంలో ఆర్. టి. సి. బస్సుల్లో స్త్రీ కండెక్టర్లను కూడా నియమించాలని, స్త్రీకి సామాజిక భద్రతను కల్పించాలని యింకా తదితర డిమాండ్లపై తీర్మానాలను ఆమోదించారు.

కుమారి రాంభట్ల అరుణ కన్వీనర్‌గా, కుమారి జయశ్రీ కుమారి సుస్మలు సహాయ కన్వీనర్లుగా నూతన కమిటీ ఎన్నికయ్యింది.

తొలుత రాష్ట్ర యువ మహిళా నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి, నగర యువ మహిళా నాయకురాలు కుమారి జమునారాణి వైర్మన్ జెండా ఎగరేసి ఆవిష్కరించారు. మార్క్సిస్టు మేధావి, ప్రముఖ నాటక రచయిత శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ కామ్రేడ్ ఉపాధ్యాయుల డాంగే తదితరుల వ్యతిరేకల సందేశాలు సూచకంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

ప్రజానాట్యమండలి కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో, కుమారి సుస్మ నేతృత్వంలో నృత్యంతో అత్యంత ఉత్సాహ వంతంగా జరిగిన ఈ సదస్సు ముగిసింది.

సిరియాకు లెబనాన్ నాయకుల తీర్థయాత్రలు :

అన్ని రంగాలలో అంతర్యుద్ధం ఉధృతి

బీరుట్, సెప్టెంబరు 13

అంతర్యుద్ధంలో అన్ని రంగాలలో ఒకవైపు కాల్పులు నిరంతరాయంగా సాగుతుండగా మరోవైపు సిరియా నాయకులతో సంప్రదింపులకై డమాస్కస్‌కు లెబనాన్ రాజకీయ నేతల "తీర్థయాత్ర" కొనసాగుతున్నదని ఎ. ఎఫ్. పి. వార్తా సంస్థ కథనం

11 రోజులో ఎలియాస్ సార్కిస్ అధ్యక్ష పదవి చేపట్టవలసి ఉండగా ప్రధాని రషీద్ కరామీ సిరియా అధ్యక్షుడు అసాద్‌తో చర్చించాడు ముస్లిం నాయకుడు మాజీ ప్రధాని సాయెబ్ సలామ్ రేపు డమాస్కస్ వెళ్లాడు. అతివాద నాయకుడు కమల్ జంబ్లాట్ పై విధ్వంసక ఆయన తీవ్ర విమర్శ చేశారు. జంబ్లాట్ ఇంతవరకూ డమాస్కస్ పోలేదు.

మొన్న రాత్రి బీరుట్ చేరువగా ఒక రాజకీయపైన సమావేశంలో పాలస్తీనా పక్షాన్ని వాద నాయకుల్లో ఒకరయిన అబూ అయాద్, సిరియా విమాన దళాధిపతి వాలీ జమీరి పాల్గొన్నారు

గత జూలైలో లెబనాన్‌లో సిరియా జోక్యాన్ని అబూ అయాద్ తీవ్రంగా వ్యతిరేకించాడు. మితవాదులను వత్తాసుగా సిరియా జోక్యం జరిగినట్లు పరిగణించ బడింది.

అన్ని రంగాలలో తుర్పణలు పాగుతున్నట్లు మితవాద పక్షాంగిస్టు రేడియో ధానిని తెలిపింది. రాజధాని తూర్పు సగం కొండ ప్రాంతాలలో భీకర పోరాటం సాగుతుంది ఉత్తరాన అతివాదుల ఆధీనంలో వున్న ఉన్న టిపోలి నగరంపై మితవాదులు దాడి చేశారు.

తూర్పుగా "ఇస్లామిక్ అసెంబ్లీ" ప్రతినిధి వర్గం డమాస్కస్ వెళ్లి తిరిగివచ్చింది సిరియా పాలస్తీనా సంబంధాలు పెరిగాయని వచ్చే కొద్ది రోజుల్లో పోరాటం అంతమవుతుందనీ ప్రతినిధి వర్గంలో ఒకరన్నారు

ఈజిప్టు పార్లమెంటు ఎన్నికలు

కైరో సెప్టెంబరు 13

ఈజిప్టు పీపుల్స్ అసెంబ్లీ (పార్లమెంటు) కి అక్టోబరు 23 న సాధారణ ఎన్నికలు జరుగుతాయని ఆ దేశ అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న తెలిపాడు

రెండవ దఫా పోలింగ్ నవంబరు 6 న జరుగుతుందని ఆయన తెలిపాడు

రేపు విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

ఈ దిగువ కేంద్రములలో

విజయవాడ	.	శ్రీ లక్ష్మీటాకీస్
గుంటూరు		శ్రీ సరస్వతీపిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం		నవరంగ్ థియేటర్
కాకినాడ	..	ఆనంద్ (ఎ సి.)
రాజమండ్రి	...	స్వామిటాకీస్
ఏలూరు	..	విశ్వశాంతిథియేటర్
భీమవరం	...	వెంకట్రామటాకీస్
విజయనగరం	.	మినర్వాటాకీస్
మచిలీపట్నం	...	పటరాజ్ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ		శ్రీ గంగామహల్
అమలాపురం	.	వెంకటరమణపిక్చర్ ప్యాలెస్
ఒంగోలు		శ్రీ బాలకృష్ణసూపర్ డీలక్స్
వెల్లూరు	...	మాధవ్ థియేటర్
పొలకొల్లు	.	గజలక్ష్మి ప్యాలెస్
		(17 వ తేదీ నుండి)
హైదరాబాదు	....	ప్రభాత్
హైదరాబాదు	...	మీరా
సికింద్రాబాదు	.	అంజలి
బాలానగర్	....	శోభన
వరంగల్	..	దుర్గాకళామందిర్
ఖమ్మం	....	సుందర్ మహల్
తిరుపతి	....	జ్యోతిటాకీస్
చిత్తూరు	..	ఎం.ఎస్ ఆర్ మూవీలాండ్
మదనపల్లి		మల్లిఖార్జునటాకీస్
కడప	....	అప్సరపిక్చర్ ప్యాలెస్
కర్నూలు	...	అలంకార్ థియేటర్
బళ్ళారి		సంగంథియేటర్
అనంతపూర్	....	నీలంథియేటర్
అనంతపూర్		త్రివేణి
తెనాలి	....	అలంకార్
		[16 వ తేదీ నుండి]



ప్రకటన

వాకిళ్లయిండ్లు కృష్ణాజిల్లా విజయవాడ కావుస్తులు కళాకార విశ్వేశ్వరరావు గారి భార్య ఎంగర్ కుమారి (2) డిటో కావుస్తులు కళాకార ప్రకాశరావు గారి భార్య అన్న పూర్ణమ్మ గారి తరపున యిచ్చు నోటీసు

నా మొదటి క్లయింటు గారి భర్త యిచ్చిన రెండవ క్లయింటు గారి కుమారుడు నా అయిన కళాకార విశ్వేశ్వరరావుగారు హత్యగా ది 6.7.76 న మరణించినారు వారి లోకులకు యివ్వవలసిన బాకీలు యేమీ లేవని యిందుమూలముగా బహిరంగముగా తెలియచేయడమైనది.

కె.వి.ఎస్.ఎన్. ప్రసాదరావు,
(బి. ఎ బి యల్)
అడ్వొకేట్ విజయవాడ-2.

పూజా సందర్భంగా

సెలవు దినాలను ఉపయోగించుకొనే వారి కొరకు ఈ క్రింది ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుపబడతాయి

ఎ) చేరు స్థలము	తేదీ		వేళలు
అహమ్మదాబాదు (వయా నాగపూర్)	26-9-76	హౌరా	పోక 21 35
		నాగపూర్	రాక 20 00
			పోక 20 20
		అహమ్మదాబాదు	రాక 18 00 (28 9-76 న)
మద్రాసు	28 9-76	హౌరా	పోక 14 30
	29-9 76	కాజీపేట	రాక 11 00
			పోక 11 30
		మద్రాసు	రాక 08-00 (30 9 76 & 1-10-76 న)
బొంబాయి (వయా నాగపూర్)	29- -76	హౌరా	పోక 21 35
		నాగపూర్	రాక 20 00
			పోక 20 20
		బొంబాయి	రాక 15 40 (1-10-76 న)

నోట్: ఈ ట్రైన్స్ అన్నీ మొదటి తరగతి రెండవ తరగతి రెండవ తరగతి స్లీపర్ వసతి కలిగి వుంటాయి.

బి) పూజా సందర్భంగా పూరీకి ఏర్పాటుచేయబడిన ప్రత్యేక ఏర్పాటు
1976 సెప్టెంబరు 25 మరియు అక్టోబరు 10 న మధ్య ప్రతిరోజూ హౌరా - పూరీ ఎక్స్‌ప్రెస్ మరియు జగన్నాథ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌కు ఒక్కొక్కదానికి అదనముగా 6 బోగీలు కలుపబడినవి.
నోట్: జగన్నాథ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ వయా కటక్ నడుస్తాయి.

సి) టాటానగర్ పాట్నాల మధ్య
టాటానగర్ - పాట్నా ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌కు 87 అప్/88 డౌన్ 4 అదనపు రెండవ తరగతి బోగీలు తగిలింపబడతాయి

డి 25 9-76 & 29 9-76 తేదీలలో హౌరా/కాంచి నుండి పాట్నాకు రెండు జనతా స్పెషల్స్ రన్ చేయబడతాయి.
రేట్లు: మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్‌లాగే.

బెర్త్‌ల రిజర్వేషన్: కలకత్తా: మొదటి తరగతి, రెండవ తరగతి స్లీపర్ } ఆగ్నేయ రైల్వే బుకింగ్ ఆఫీసు ఎస్‌ప్లనేడ్ మాన్షన్స్, కలకత్తా
రెండవ తరగతి సీట్లు: హౌరా స్టేషన్‌లో
ఇతర స్టేషన్లు: అన్ని తరగతులు: ఆయా బుకింగ్ ఆఫీసులలో

ఇతర వివరాలకొరకు చీఫ్ రిజర్వేషన్ సూపర్‌వైజర్, ఆగ్నేయ రైల్వే బుకింగ్ ఆఫీస్, ఎస్‌ప్లనేడ్ మాన్షన్స్, కలకత్తా హౌరా స్టేషన్ మరియు రూఫుమీద ఉన్న ఆ యా ఇతర స్టేషన్ మాస్టర్స్‌ను సంప్రదింపండి.
మా భాగాదారులకు, సంతోషదాయకమైన ప్రయాణం మరియు పెంపుడినాలు ఆనందదాయకంగా గడపాలని ఆశిస్తున్నాం,

అన్ని వేళల మీ సర్వీసులో ఆగ్నేయ రైల్వే
ఆర్థిక వ్యవస్థలో కీలకరంగాలకు దోహదంచేస్తున్న రైల్వే

రేడియో

బుధవారం - సెప్టెంబరు 15
శక 1898 భాద్రప్రద 24

హైదరాబాద్ (ఎ)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని. భగవద్గీత, 6.55 కవితాంజలి; 7.15 జానపద గేయాలు; 7.30 చిత్రసీమ - అమర శిల్పి జక్కన్న, అమాయకురాలు, ఇందిపోటు మనసు - మాంగల్యం, మీనా, మాయాబజార్, రాము, శ్రీదేవి; 8.30 పాకాల పద్మావతీదేవి - గానం; 11.45 ఉన్నతపాఠశాలలకు: 12 05 పాకాల పద్మావతీదేవి గానం; 12 20 హిందీ పాఠం. 1.00 చిత్రసీమ - సంతోషం, బుద్ధిమంతుడు, సెక్రటరీ, మనుషులు - మమతలు, ఆదర్శ కుటుంబం, బాటసారి; 2 10 ఉన్నత పాఠశాలలకు; 5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి); 5-45 పాకాల పద్మావతీదేవి.గానం; 6.35 గ్రామసీమలు; 8.00 మీకు కోరిన పాటలు; 8.45 లలిత సంగీతం - వి. సుబ్బలక్ష్మి; 9.45 విజ్ఞాన, పాంకేతిక శాస్త్రాలు. పత్రికా కార్యక్రమం; 10.30 జాతీయ సమైక్యత, ప్రసార సమాప్తి

విజయవాడ

6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని - దేశభక్తి గేయం, సంప్రదాయ కీర్తనలు; 7.15 జానపద గేయాలు; 7.40 ఈ మాసపు పాట; 7 45 చిత్రతరంగిణి, 8.30 కొడాలి వెంకటేశ్వరరావు - గానం; 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 కొడాలి వెంకటేశ్వరరావు - గానం; 1.00 పొన్నా - పొగడు; 1 05 చిత్రతరంగిణి; 2.10 ఉన్నత పాఠశాలలకు, 5.30 సంగీత శిక్షణ (సీనియర్లకు); 5.45 లలితసంగీతం. జి. కనకదుర్గ; 6.30 యువవాణి. 8.15 దీక్ష - చిన్న నాటిక; 8.25 కనుమూరి; 9 15 ఆంగ్ల ప్రసంగం; 9.30 లలిత సంగీతం - జి. కనకదుర్గ - 9.45 విజ్ఞాన, పాంకేతిక శాస్త్రాలు - పత్రికా కార్యక్రమం; 10.30 జాతీయ సమైక్యత - ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

405.4 మీ. (740 కి. హెం.)

ప్రసారము I

6.00 వందే మాతరం. సుప్రభాతం. 6.05 భక్తిరంజని - భద్రాచల శ్రీరామదాసు ఎభారం, మోక్షగుండ రామయణ కీర్తనలు, భక్తిగేయం. పుష్పాంజలి - భక్తి గేయాలు; 7.45 మధురిమ

ప్రసారం-II

12.05 మధుమంజరి, 1.00 ఎమ్ డి రామనాథన్ - గానం.

(I, II, ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

ప్రసారము III

5.45 వాద్యగోష్ఠి; 6 25 ప్రసార విశేషాలు వాద్య సంగీతం; 6.50 ఉషఃకాంతులు; 8.00 రాగలహరి; 8.30 ప్రసంగం; 9.30 శ్రీరంగం గోపాలరత్నం - జానపదాలు; 9.45 విజ్ఞాన, పాంకేతిక శాస్త్రాలు; 10.30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ప్రసారము I

357.1 మీ. (841 కి. హెం.)

6.00 వందేమాతరం; సుప్రభాతం; 6.10 భక్తిరంజని - పట్టవర్తి నాయనా నాదాద్యుల భక్తికీర్తనలు; 7.30 కర్ణాటక సంగీతం - ఎస్. ఏ పటాభి - వేణువు; 8.30 చిత్రమంజరి: మనుషులు - మట్టి బొమ్మలు, మనుషులు మారాలి, నీకేనా అడది, నిన్నులాంటి మనిషి, పరివర్తన, అంతా విజయం, కారడ.

ప్రసారం - II

12.05 చిత్రలహరి - విశాఖ నుండి; 1.00 వంగీతామృతం - టి. ఆర్. మహాలింగం - వేణువు.

ప్రసారం - III

5.45 ప్రాంతీయ సంగీతం; 6.50 రాయలసీమ దరలు, జాతీయ సమైక్యత; 8.00 అభిరుచి; 9.30 ప్రసంగం.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

'ఫ్లస్సిన' జబుబు, 'ఫూ'లకు కొత్తమందు

బొంబాయి, సెప్టెంబరు 13

అంటువ్యాధులు విపరీతంగావున్న ఈ కాలంలో వ్యాధిగ్రస్తులనుండి వైరస్‌లు గాలిద్వారా వ్యాపించి జలుబు, 'ఫూ' జ్వరాలకు దారితీస్తున్నాయి. శరీరంలో సహజంగా వున్న వ్యాధినిరోధక శక్తులు ఈ వైరస్‌లను ఎదుర్కోలేనివికావు. అయితే ఎక్కువగా అలసిపోవడంవల్లనో విటమిన్ కొరతవల్ల శరీర నిరోధకశక్తితగ్గి వ్యాధి సంక్రమణకు అవకాశంగా కల్పిస్తున్నది

ఈ జలుబు, 'ఫూ'లవల్ల విపరీతమైన వంటినొప్పి, తలభారం, ముక్కువెంట నీరుకారడం, తరచుగా దగ్గు, చెవిటి పట్టడం మొదలైన లక్షణాన్నీ జలుబుకు సంబంధించినవే.

వీటి నిరోధానికి ఇన్నుడు కొత్తగా వచ్చేముందు 'ఫ్లస్సిన' జలుబు 'ఫూ'లకు సంబంధించిన వైరస్‌ల విస్తారణకు ఎంతో ఉపయోగపడుతున్నది.

జలుబు, 'ఫూ'లకు వాడే ఇతరమందులకన్నా 'ఫ్లస్సిన' వాడితే వెంటనే బాధా నివారణ జరుగుతుంది తలనొప్పి వంటి నొప్పులు, వెన్నుపోటు, వంటినొప్పి లాంటి బాధపై కూడా 'ఫ్లస్సిన' బాగా పని చేస్తుంది.

ఒక్క విళ్ళ వాడితే జలుబు 'ఫూ'లకు ఎంతో ఉపశమనం కలుగుతుంది.



విశాలాంధ్ర విజ్ఞాన సమితితరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57